# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారీగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 123 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, సోమవారం - 12 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందని గుర్తుపెట్టుకోండి చంద్రబాబూ



సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడంతో రైతులకు నష్టం వాటిల్లుతుందని ఆరోపించారు.

2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియంను ఇప్పటివరకూ చెల్లించలేదు.

అమరావతి : ఏపీ రైతుల పట్ల చంద్రబాబు నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడంతో రైతులకు నష్టం వాటిల్లుతుందని ఆరోపించారు. రైతు బాగుంటేనే .. రాష్ట్రం బాగుంటుందని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబుకు ఆదివారం ఎక్స్ వేదిక ద్వారా సూచించారు. 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియంను ఇప్పటివరకూ చెల్లించలేదు. దీనివల్ల రైతులకు ఉచిత పంటల బీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం

## రాష్ట్రానికి మరో రెండు రోజులు వర్ష సూచన..!

- ఏడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..!!
- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.



తెలంగాణలో మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా..2లో

## జగన్.. బోత్ ఆర్ నాట్ సేమ్.. మంత్రి అచ్చెన్న మాస్ సెటైర్స్..!



జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు.

గత ప్రభుత్వ పాలనలోని లోపాలను ఎత్తి చూపుతూ సెటైర్లు వేశారు.

# కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్ గేటు....

- తుంగభద్ర డ్యామ్ దిగువకు నీరు విడుదల
- తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయిన సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారని తెలిపారు.
- మరోవైపు తుంగభద్ర డ్యామ్ అధికారులతో తాత్కాలిక గేట్ ఏర్పాటు
- తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయిన నేపథ్యంలో మంత్రి భరత్.. కర్నూలు కలెక్టర్‌తో మాట్లాడారు.

### ఏపీ అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు...




తుంగభద్ర డ్యామ్ కొట్టుకుపోయిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుంగభద్ర డ్యామ్ దిగువకు నీరు విడుదలవుతున్న నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. జలవనరుల శాఖ అధికారులు డ్యామ్ వద్దకెళ్లి పరిస్థితిని గమనించాలని కోరారు. అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని.. తనకు కూడా వివరాలు అందజేయాలని వారిని ఆదేశించారు. మరోవైపు తుంగభద్ర డ్యామ్ అధికారులతో తాత్కాలిక గేట్ ఏర్పాటుపై గురించి మాట్లాడాలని మంత్రి పయ్యావుల కేశవ్‌ను చంద్రబాబు ఆదేశించారు. గేటు ఏర్పాటుకు సంబంధించిన ప్రత్యామ్నాయ చర్యలకు సహకరించాలని చెప్పారు. అయితే డ్యామ్ గేట్లు పాత డిజైన్ల కారణంగా స్టాప్‌లాక్‌లు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఇబ్బందులు పడుతున్నారని పయ్యావుల కేశవ్ ఈ సందర్భంగా చంద్రబాబుకు వివరించారు. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి అధిక ఇన్ ఫ్లో వచ్చే అవకాశం ఉన్నందున కర్నూలు, నంద్యాల జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్‌ను చంద్రబాబు కోరారు. మిగతా..2లో




## ఎయిర్‌పోర్టులను త్వరలో నిర్మిస్తామని కేంద్రమంత్రి

తెలంగాణలో కూడా కొత్త ఎయిర్ పోర్టులను నిర్మిస్తామని స్పష్టం చేశారు.

దేశవ్యాప్తంగా చాలా ఎయిర్ పోర్టులను త్వరలో పూర్తి చేయనున్నామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

2026 జూన్ నెలలోపు ఎయిర్ పోర్ట్ ప్రారంభించాలని నిర్ణయించుకున్నామని అన్నారు.



విజయనగరం: ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్లు, దగదర్తి, నాగార్జునసాగర్, కుప్పంలో ఎయిర్‌పోర్టులను త్వరలో నిర్మిస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. వీటితో పాటు తెలంగాణలో కూడా కొత్త ఎయిర్ పోర్టులను నిర్మిస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా చాలా ఎయిర్ పోర్టులను త్వరలో పూర్తి చేయనున్నామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.రామ్మోహన్ నాయుడు ఆదివారం నాడు విజయనగరంలో పర్యటించారు. పలు అభివృద్ధి పనుల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... మిగతా..2లో

## సాగర్ ప్రాజెక్టుకు గోదావరి జలాలు పరవళ్లు




ప్రాజెక్టు గోదావరి జలాల ఎత్తిపోతలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం పరిశీలించారు.

ప్రాజెక్టు గోదావరి జలాల ఎత్తిపోతలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం పరిశీలించారు.

సిద్దిపేట : సిద్దిపేట జిల్లాలోని రంగనాయక తొక్కుతున్నాయి. ఈ ప్రాజెక్టు గోదావరి జలాల ఎత్తిపోతలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులకు నీరందించాలనే నిత్య తపనకు ఈ ప్రాజెక్టు నిదర్శనమన్నారు. అన్నదాతల ఆనందమే, వారి ముఖాల్లో చిరునవ్వే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. మిగతా..2లో

## కోల్‌కతా హత్యాచార ఘటన..



వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనలో మరో కీలక పరిణామం

కాలేజ్ డీన్ బుల్బుల్ ముఖోపాధ్యాయ్‌కు ఈ బాధ్యతలను అప్పగించింది

ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మెడికల్ కాలేజ్ విద్యార్థులు,

ఘటనకు బాధ్యులను 48 గంటల్లోపు అరెస్టు చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించింది

## గీత దాటిన ఆర్ఎంపీలు, పీఎంపీలు...

- భీమవరంలో పరిధిలు దాటుతున్న వైద్యం....
- ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలు పక్కనే మందుల షాపులు..
- అవి ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలు కాదు...
- పెద్ద ఆసుపత్రుల మాదిరే నిర్వహణ..
- ఇప్పటికైనా వైద్య శాఖ స్పందిస్తుందా....




భీమవరం ఆగస్టు 11 జనం రిపోర్టర్: భీమవరంలో ఆర్ఎంపీలు పీఎంపీలు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి వైద్యాన్ని చేస్తున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆర్ఎంపి పిఎంపీల యూనియన్లకు నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ నిబంధన ప్రకారం మాత్రమే ఫస్ట్ ఎయిడ్ చేయాలని, ఇంజక్షన్ చేసినా, మందులు విక్రయించినా, రోగులను ఆసుపత్రిలో అడ్మిన్ చేసుకున్నా,



## చట్టసభల్లో భాష మారాలి...



- తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా తెలుగు భాష మాట్లాడేలా కృషి చేయాలని అన్నారు.
- చదువు చెప్పిన గురువుకు తప్ప ఎప్పుడూ ఎవరి కాళ్లు తాను పట్టుకోలేదని స్పష్టం చేశారు.
- ముఖ్యంగా యువత మాతృ భాషలో మాట్లాడాలని వెంకయ్యనాయుడు సూచించారు.

విజయవాడ: విజయవాడలోనే స్టూడెంట్ లీడర్‌గా తన రాజకీయ జీవితం ప్రారంభమైందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గుర్తుచేసుకున్నారు. ఈ మధ్య చట్ట సభల్లో కూడా అసభ్యకర పదజాలం లేదా వ్యక్తి దూషణలు, కుటుంబ సభ్యుల వ్యక్తిగత విషయాలపై అసభ్యకరంగా మాట్లాడుతున్నారని.. అది మారాలని హితవు పలికారు. చట్టసభల్లో హుందాతనంగా మంచిగా మాతృభాషలో మాట్లాడాలని సూచించారు. అసెంబ్లీలో ప్రజాసమస్యలపైనే ఎక్కువగా మాట్లాడాలని వెంకయ్యనాయుడు వెల్లడించారు.

### "మహానేత" పుస్తకం..

ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైనది ఓటు అని.. దాని అందరూ సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. విజయవాడలో ఆదివారం నాడు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. "మహానేత" పుస్తకాన్ని పలువురు ప్రజాప్రతినిధులకు వెంకయ్యనాయుడు అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... ప్రజా జీవితంలో ఈ మధ్య కాలంలో గౌరవం కన్నా అవసరాల కోసం మర్యాదలు చేస్తున్నారని వెంకయ్యనాయుడు చమత్కరించారు. మిగతా..2లో

## ప్రాజెక్టులు హై ప్రియార్టీలో పెట్టి అతి త్వరలో పూర్తిచేస్తామని స్పష్టం



జిల్లాలో ప్రాజెక్టులు పూర్తికాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

సాగునీటి ప్రాజెక్టు పనులపై ఆదివారం నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష

ప్రాజెక్టులు హై ప్రియార్టీలో పెట్టి అతి త్వరలో పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

## కృష్ణమ్మ అందాలను చూస్తూ పర్యాటకులు పరవశిస్తున్నారు.




- నాగార్జున సాగర్ డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల
- ఆదివారం సెలవు కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో పర్యాటకులు నాగార్జున సాగర్ డ్యాంకు తరలివచ్చారు.
- రిజర్వాయర్ గేట్ల నుంచి వదులుతున్న కృష్ణమ్మ అందాలను చూస్తూ పర్యాటకులు పరవశిస్తున్నారు.

నల్గొండ: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండకు ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. నాగార్జున సాగర్ డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

## సాగర్ ప్రాజెక్టుకు గోదావరి జలాలు పరవళ్లు

మొదటి పేజీ తరువాయి

ఈ జలదృశ్యాన్ని చూస్తుంటే మనసు పులకరించిపోతోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయక సాగర్ జలాశయాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు లింక్-2లో ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. దిగువన పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి జలాశయం నుంచి అండర్ టన్నెళ్ల ద్వారా నందిమేడారంలోని నంది పంప్‌హౌస్‌కు జలాలు చేరుతుండగా, శనివారం ఒక మోటర్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని నంది రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తున్నారు. అక్కడి నుంచి జంట సొరంగాల ద్వారా కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్‌లోని గాయత్రీ పంప్‌హౌస్‌కు తరలిపోతున్నాయి. ఇక్కడ కూడా ఒకే మోటర్ నడిపిస్తున్నారు. మొత్తం 3,150 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తూ శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి తరలిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు ఎల్లంపల్లి నుంచి 13 టీఎంసీలకుపైగా జలాలు మధ్య మానేరుకు తరలించినట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మధ్యమానేరు జలాశయంలో 27.54 టీఎంసీల నీటి సామర్థ్యానికిగాను ప్రస్తుతం 17.06 టీఎంసీల నీటి నిలువ ఉన్నట్టు అధికారులు తెలిపారు. మధ్యమానేరు నుంచి సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరిలోని అన్నపూర్ణ ప్రాజెక్టుకు నీటిని తరలిస్తున్నారు.మధ్యమానేరు నుంచి అండర్ టన్నెళ్ల ద్వారా తిప్పాపూర్‌లోని సర్జ్‌పూల్‌కు జలాలు చేరుతుండగా, ఇక్కడ పంప్‌హౌస్‌లో రెండు బాహుబలి మోటర్ల ద్వారా 6,440 క్యూసెక్కులు అన్నపూర్ణ జలాశయానికి చేరుకుంటున్నాయి. ఇక్కడ జలాశయం గేట్లు తెరిచి అంతే మొత్తంలో రంగనాయకసాగర్‌కు వదులుతున్నారు.

## ఎయిర్‌పోర్టులను త్వరలో నిర్మిస్తామని కేంద్రమంత్రి

మొదటి పేజీ తరువాయి

ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే శక్తి భోగాపురం ఎయిర్ పోర్ట్‌కి ఉందని తెలిపారు. 2026 జూన్ నెలలోపు ఎయిర్ పోర్ట్ ప్రారంభించాలని నిర్ణయించుకున్నామని అన్నారు. ప్రాజెక్ట్ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ప్రతినెల ఎయిర్ పోర్ట్ పనులను పరిశీలించి వేగవంతం చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు 36.6 శాతం పనులు పూర్తి అయ్యాయని స్పష్టం చేశారు. అనుకున్న సమయానికి ముందే పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఉడాన్ స్కీమ్ వల్ల భారతదేశ విమానయాన శాఖ ప్రపంచంలోనే ఉన్నతంగా తయారైందని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

జలహారతులను పునరుద్ధరిస్తాం: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మరోవైపు.. కృష్ణా, గోదావరి సంగమం దగ్గర జలహారతులు పునరుద్ధరిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. జలహారతులపై మంత్రుల కమిటీ భేటీ అయింది. దేవస్థానాలకు త్వరలో కొత్త పాలకమండళ్లు నియమిస్తామని తెలిపారు. కింద 160 ఆలయాలు పున: నిర్మిస్తామని ఆనం రామనారాయణరెడ్డి వివరించారు. ఆలయ భూములు పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. రూ.50వేల కంటే తక్కువ ఆదాయం ఉన్న ఆలయాలకు ఆర్థిక సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. తిరుమల నుంచే దేవాదాయ శాఖలో ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. ఏ చిన్న ఆరోపణలు వచ్చినా నివేదికలు తెప్పించుకుంటున్నామని అన్నారు. నెల్లూరు జిల్లాలో ఐదుగురు దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరో వివాదాస్పద అధికారిపై విచారణ చేపడతామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## కృష్ణమ్మ అందాలను చూస్తూ పర్యాటకులు పరవశిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో ఆదివారం సెలవు కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో పర్యాటకులు నాగార్జున సాగర్ డ్యాంకు తరలివచ్చారు. సాగర్ గేట్ల ద్వారా జాలువారే నీటిని వీక్షిస్తున్నారు. అనంతరం శాంతిసిరి, నాగసిరి లాంచీలలో నాగార్జున కొండకు పర్యాటకులు తరలివెళ్లారు. రిజర్వాయర్ గేట్ల నుంచి వదులుతున్న కృష్ణమ్మ అందాలను చూస్తూ పర్యాటకులు పరవశిస్తున్నారు. ఒకవైపు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూనే మరోవైపు సాగర్ జలాశయం వద్ద పర్యాటకులు సందడి చేస్తున్నారు. అయితే, నాగార్జునసాగర్‌లో పోలీసులు ఆంక్షలు విధించారు. ఆదివారం కావడంతో సాగర్ అందాలను చూడటానికి పర్యాటకులు పోటెత్తుతుండటంతో ప్రధాన డ్యామ్, పవర్ హౌస్ పరిసరాల్లోకి పర్యాటకులు వెళ్లకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉంటే.. ప్రజలు అధికంగా వస్తుండటంతో 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ప్రజలు నాగార్జునసాగర్ వద్దకు భారీగా తరలి వస్తున్న ట్రాఫిక్‌ను త్వరగా క్లియర్ చేయడం లేదని పర్యాటకులు విమర్శలు చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేవలం పోలీస్ కుటుంబాలకు, బంధువులకు మాత్రమే పర్యాటక కేంద్రంగా మారిందంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు సంబంధించిన వాహనాలను పంపించే పనిలోనే సెక్యూరిటీ ఉన్నారని అన్నారు. వందల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చినప్పటికీ పర్యాటక కేంద్రం దగ్గరకు వెళ్లనివ్వడం లేదని కొంతమంది పర్యాటకులు అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రాజెక్టు వద్దకు కేవలం రికమండేషన్ ఉంటేనే వాహనాలు పంపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే పోలీసులు ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని పర్యాటకులు మండిపడుతున్నారు. కాగా, మీడియాకు కూడా పోలీసులు ఆంక్షలు పెట్టారు. నాగార్జున సాగర్ వద్ద పోలీసుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వీక్షకులు చెబుతున్నారు. తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంటున్నారు. మరోవైపు చిన్న పిల్లలతో వచ్చిన వారు ట్రాఫిక్‌లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఎండతో మరో వైపు ట్రాఫిక్‌తో పర్యాటకులు చాలా అవస్థలు పడుతున్నారు.

## జగన్.. బోత్ ఆర్ నాట్ సేమ్.. మంత్రి అచ్చెన్న మాస్ సెటైర్స్..!

మొదటి పేజీ తరువాయి

అమరావతి, ఆగష్టు 11: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ పాలనలోని లోపాలను ఎత్తు చూపుతూ సెటైర్లు వేశారు. ఆదివారం నాడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో జగన్ పాలనను విమర్శిస్తూ మంత్రి అచ్చెన్నాయుడు పోస్ట్ చేశారు. 'అసమర్థ పాలనా విధానాలతో అన్నదాతలను ఆత్మహత్యల వైపు పురికొల్పిన నిర్లక్ష్య పాలన నీది జగన్.. అదే అన్నదాతలకు ఆపన్నహస్తం అందిస్తూ విత్తనం నుంచి మార్కెట్ వరకు ప్రతీ సమస్యకు పరిష్కారం చూపే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం మాది. అంటూ బాలయ్య సినిమాలోని పంచ్‌ను వేశారు.

అచ్చెన్న ఏమన్నారంటే..

'రాష్ట్ర చరిత్రలోనే నీ పరిపాలనలో రైతులకు చీకటి రోజులు. సిద్ధం ఫ్లెక్సీలు మీద చూపించిన శ్రద్ధ ఏనాడైనా రైతుల మీద చూపించావా జగన్. రైతులకు పథకాలు నిలిపేసి.. నీ దిష్టిబొమ్మ వేసిన పాస్ పుస్తకాలు, సమాధి రాళ్ల లాంటి సర్వే రాళ్లు పంపించావు. కేవలం ఖరీఫ్‌లో మాత్రమే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి, రబీకి ఏ నాడూ ఒక్క రూపాయి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించకుండా రైతులను నట్టేట ముంచిన నీచమైన చరిత్ర నీది జగన్. అసమర్థ, అరాచక పరిపాలనలో, అసత్య ఆరోపణల్లో నువ్వు ఒక వర్గానికి ఆదర్శం. అధికారంలో ఉన్నప్పుడు పరదాలు అడ్డు పెట్టుకొని పోలీసు బలగాల మధ్య తిరిగిన నువ్వు ఒక్కసారైనా రైతుల మధ్యకు వెళ్లి ఉంటే ఖచ్చితంగా నీకు దేహ శుద్ధి చేసి ఉండేవారు. పంటల బీమా, విత్తనాలు, ఎరువులు, రాయితీపై బిందు సేద్యం, రాయితీపై యంత్రపరికరాలు, ఉద్యాన పంటల రాయితీ.. వీటిలో ఒక్కటైనా రైతులకు అందించావా? సిగ్గు లేకుండా రాష్ట్రం నుంచి పారిపోయి రాజకీయ డ్రామాలు మొదలు పెట్టావు.'

## గీత దాటిన ఆర్ఎంపీలు, పీఎంపీలు...

మొదటి పేజీ తరువాయి



అదే మాదిరిగా మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్లకు వైద్యం చేసినా కూడా అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేశ్వర రావు నోటీసులు ద్వారా హెచ్చరించారు. అవసరమైతే ఆకస్మిక తనిఖీలు చేసి అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు. అయినప్పటికీ జిల్లా కేంద్రంలో కొంతమంది ఆర్ఎంపీలు, పీఎంపీలు పెద్ద ఆస్పత్రులు మాదిరిగా తమ ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను నిర్వహిస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. ఆ కేంద్రాలలోనే రోగులకు బీపీ చెక్ చేయడం, ఇంజక్షన్ లు చేయడం, సెలైన్లు ఎక్కించడం, మందులు ఇవ్వడం లాంటి కార్యక్రమాలు చేస్తూ రోగులకు వ్యాధులను మరింత ముదిరే విధంగా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఆర్ఎంపీలు పీఎంపీలు అంటే ఒకప్పుడు గ్రామాలకు, పట్టణాలకు చిరుదివ్వెలుగా పేరు ఉండేది. కానీ రాను రాను డబ్బుకు ఆశపడి ప్రతి వ్యాధికి కూడా వైద్యం చేయగలమనే ధీమాతో రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ముఖ్యంగా తమ ఫస్ట్ ఎయిడ్ కేంద్రాల ప్రక్కనే మందుల షాపులను కూడా నిర్వహిస్తూ ఎంబిబిఎస్, ఎండి, ఇతర స్పెషలిస్టుల ఆసుపత్రుల మాదిరిగా తమ ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను మార్చారు అంటే సందేహం లేదు. ప్రస్తుత సీజన్ బట్టి వైరల్ ఫీవర్లు, మలేరియా ,డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో రోగులు ముందుగా తమ సమీపంలో ఉన్న పీఎంపీలు, ఆర్ఎంపీలు వద్దకు వెళ్లి వైద్యాన్ని పొందుతున్నారు. తీరా వ్యాధి ముదిరిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రికి గాని, ప్రైవేట్ ఆస్పత్రికి గాని వెళ్తే అప్పటికే ఆలస్యం కావడంతో ఎక్కువ రోగులు ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు. భీమవరం లో కొంతమంది ఆర్ఎంపీలు, పీఎంపీలు ఎంబిబిఎస్ , ఎండి మాదిరిగా తమ ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్పందించి ఆర్ఎంపి పిఎంపీలు చేస్తున్న అతి వైద్యానికి అడ్డుకట్ట వేసి, ప్రజలు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్ గేటు....

మొదటి పేజీ తరువాయి

దీంతో అధికారులు.. కౌతాలం, కోస్గి, నందవరం, మంత్రాలయం తదితర లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఇందుకు సంబంధించి మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయిన సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో తుంగభద్ర డ్యామ్ వద్దకు సెంట్రల్ డిజైన్ కమిషనర్‌తో పాటు ఇంజనీరింగ్ డిజైన్స్ బృందాన్ని కూడా ఏర్పాటు చేసి పంపించడం జరిగిందని తెలిపారు. డ్యామ్ గేటు కొట్టుకుపోయినందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. తాలం ,కోసిగి మంత్రాలయం, నందవరం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల అధికారులను అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఇక, తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయిన నేపథ్యంలో మంత్రి భరత్.. కర్నూలు కలెక్టర్‌తో మాట్లాడారు. తుంగభద్ర డ్యామ్‌లో నీటి నిల్వ, ఔట్‌ఫ్లోపై ఆరా తీశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఘటనపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఇక, తుంగభద్ర డ్యామ్ నిర్వాహణ బాధ్యతను తుంగభద్ర బోర్డు చూస్తుంది. ఈ ఘటనతో అప్రమత్తమైన




తుంగభద్ర బోర్డు ప్రత్యామ్నాయ చర్యలను మొదలుపెట్టింది. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయింది. శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. తుంగభద్ర నదిలోకి భారీగా వరద నీరు చేరడంతో డ్యామ్ 19వ గేటు చైన్ లింక్ తెగిపోవడంతో కొట్టుకుపోయింది. దీంతో డ్యామ్‌లోని నీరు భారీగా కిందకు వెళ్తుంది. ఈ ఘటనతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం తెల్లవారుజామున కొప్పల్ జిల్లా ఇంచార్జి మంత్రి శివరాజ్ తంగడగి తుంగభద్ర డ్యామ్‌ను సందర్శించారు. అయితే ప్రస్తుతం తుంగభద్ర డ్యామ్ నుంచి మొత్తం 33 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే తుంగభద్ర డ్యామ్ నుంచి దాదాపు 60 టీఎంసీల నీటిని విడుదల చేసిన తర్వాతే పునరుద్ధరణ పనులు చేపట్టవచ్చని అధికారులు చెబుతున్నారు. తుంగభద్ర డ్యామ్ నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు వెళ్తున్నట్టుగా తెలుస్తోంది. తుంగభద్ర డ్యామ్ నుంచి 60 టీఎంసీల నీటిని ఖాళీ చేస్తే.. ప్రాజెక్టు సామర్థ్యంలో 50 శాతానికి పైగా ఖాళీ అవుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ప్రాజెక్టులు హై ప్రియార్టీలో పెట్టి అతి త్వరలో పూర్తిచేస్తామని స్పష్టం

మొదటి పేజీ తరువాయి

నల్గొండ: కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో ప్రాజెక్టులు పూర్తికాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. చాలా వెనుకబడ్డ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తెలిపారు. డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సాగునీటి ప్రాజెక్టు పనులపై ఆదివారం నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రాజెక్ట్‌లకు సంబంధించిన కీలక విషయాలపై మంత్రి ఉత్తమ్ చర్చించారు. ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... దేవరకొండ మునుగోడు, మిర్యాలగూడ, నల్గొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు హై ప్రియార్టీలో పెట్టి అతి త్వరలో పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. సాంకేతికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. తాను రాజకీయాల్లో పదవుల్లో ఉన్నా లేకున్నా ఆ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశానని అన్నారు. తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండి ఆ పనులు పూర్తి చేయడానికి వందకు వందశాతం సర్వ శక్తులు ఒడ్డిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.



హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయిస్తా: ఎమ్మెల్యే కూనంనేని

మహబూబాబాద్: చెక్ డ్యామ్‌పై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయిస్తానని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. గార్ల మండల కేంద్రంలోని పాకల ఏటిపై ఉన్న చెక్ డ్యామ్‌ను కూనంనేని పరిశీలించారు. చెక్ డ్యామ్ వద్ద స్థానికులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంతో మాట్లాడి చెక్ డ్యామ్‌పై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హైలెవల్ బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలంలో రాంపురం, మద్దివంచ గ్రామాలకు వెళ్లేందుకు చెక్ డ్యామ్ వద్ద చాలామంది చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో హడావుడి చేశారు తప్ప అమలు చేయలేదని మండిపడ్డారు. అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్ రూ.15 కోట్లతో శంకుస్థాపన చేశారని.. ఇంతవరకు దాని పనులు ప్రారంభించలేదని చెప్పారు. అందుకనే జరిగిన ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శలు చేశారు.

# చట్టసభల్లో భాష మారాలి...

మొదటి పేజీ తరువాయి

### ఒంగోలు నుంచే రాజకీయ జీవితం..

రాజకీయ జీవితంలో 50 వసంతాలు, 75 సంవత్సరాలు(పంచ సప్తతి) పూర్తి చేసుకున్నానని తెలిపారు. విద్యార్థి నాయకుడిగా ఉన్నపుడు ఒంగోలు నుంచి తనకు టికెట్ ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. అప్పటి నుంచి తన రాజకీయ జీవితం ప్రారంభమైందని వివరించారు. రాజకీయాల్లో ఎప్పుడూ గెలుపే కాదని... ఓటమి కూడా ఎన్నో నేర్పుతుందని వ్యాఖ్యానించారు. ఓడిపోవడం వల్లే తాను పార్టీలో ఎన్నో పదవుల్లో పని చేయగలిగానని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. తాను మొదటి నుంచి నమ్మిన సిద్ధాంతం మీదే ఉన్నానని.. అలాగే రాజకీయాలు చేశానని ఉద్ఘాటించారు. తన మిత్రుడు తనను ప్రోత్సహించడం వల్లే తాను రాజకీయాల్లో రాణించగలిగానని గుర్తుచేసుకున్నారు. తర్వాత రాజకీయాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకుల నుంచి ఎంతో నేర్చుకున్నానని అన్నారు. తన బాల్యంలో తన గురువు తెలుగు భాష గొప్పతనం గురించి చెప్పారని గుర్తుచేశారు. అప్పటి నుంచి తెలుగు భాష మీద ఆ మక్కువ పెరిగిందని వివరించారు. తెలుగు భాషను ప్రతీ ఒక్కరూ నేర్చుకోవాలని వెంకయ్యనాయుడు సూచించారు.

### రాజకీయాల్లో రూపాయి ఖర్చు పెట్టలేదు..

రాజకీయాల్లో తాను ఎప్పుడూ రూపాయి ఖర్చు పెట్టలేదని స్పష్టం చేశారు. అలాగే రూపాయి తన జేబులో వేసుకోలేదని... అలాగే రాజకీయాలు చేశానని తేల్చిచెప్పారు. తాను ఉదయగిరిలో పోటీ చేసినప్పుడు ఏకంగా ఇందిరాగాంధీను ప్రచారానికి తీసుకొచ్చారని.. కానీ తనను ప్రజలు గెలిపించారని అన్నారు. బీజేపీ కార్యక్రమాలను ప్రచారం చేసిన తాను అదే పార్టీ పెద్దల మధ్య కూర్చొని సభల్లో మాట్లాడే స్థాయికి ఎదిగానని ఉద్ఘాటించారు. చదువు చెప్పిన గురువుకు తప్ప ఎప్పుడూ ఎవరి కాళ్లు తాను పట్టుకోలేదని స్పష్టం చేశారు. తన తాతయ్య, అమ్మమ్మ వాళ్లే తనకు మొదటి గురువులు ఆ తర్వాత ఆర్.ఎస్.ఎస్ దుర్గా ప్రసాద్‌లే తన గురువులని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా యువత మాతృ భాషలో మాట్లాడాలని వెంకయ్యనాయుడు సూచించారు.

### ప్రభుత్వాలు తెలుగుభాష మాట్లాడేలా కృషి చేయాలి..

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా తెలుగు భాష మాట్లాడేలా కృషి చేయాలని అన్నారు. తాను తెలుగు మీడియంలోనే చదువుకుని ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగానని అన్నారు. భవిష్యత్ తరాలకు మాతృభాష గురించి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా నేటి తరానికి తెలియజేయాలని సూచించారు. మన సంప్రదాయాల వెనుక ఎంతో సైన్స్ ఉందని.. అవన్నీ ఈతరం పిల్లలకు నేర్పించాలని వివరించారు.

# రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందని గుర్తుపెట్టుకోండి చంద్రబాబూ

మొదటి పేజీ తరువాయి


ఏర్పడింది. మా ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా ఏప్రిల్-మే నెలలో చెల్లించి నష్టపోయిన రైతులను జూన్‌లో ఆదుకున్నాం. ఖరీఫ్ పంట వేసే సమయానికి రైతులపై పైసా భారంపడకుండా ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి సమర్థవంతంగా అమలు చేశామని గుర్తు చేశారు. 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియంను ఇప్పటివరకూ చెల్లించలేదు. దీనివల్ల రైతులకు ఉచిత పంటలబీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంటల బీమా ప్రీమియంను మా ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా ఏప్రిల్-మే నెలలో చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించిన వెంటనే కేంద్రం కూడా వెంటనే తన వాటా కూడా విడుదలచేస్తుంది. ఇది జరిగిన సుమారు 30 రోజుల్లోగా బీమా కంపెనీ పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 54.55 లక్షల మంది రైతులకు గతంలో ఎన్నడూలేని విధంగా రూ.7,802 కోట్లు అందించి అండగా నిలిచి, దేశంలో పలు రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలిచిందని వెల్లడించారు. ఈ సంవత్సరం కోస్తాలో అతివృష్టి, రాయలసీమలో కరువు వల్ల పంటల దెబ్బతినే ప్రమాదం నెలకొంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికైనా మేలుకుని వెంటనే ఉచిత పంటల బీమా ప్రీమియం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాలి..

రైతుకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా సొమ్ము ఏటా రూ.20వేలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో పేర్కొన్నారు. మీరిచ్చే పెట్టుబడి సహాయం కోసం రైతులంతా ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ దాదాపు పూర్తికావొస్తున్నా ఇప్పటివరకూ దీనిపై ఎలాంటి ప్రకటనా లేదని జగన్ ఆరోపించారు. మా ప్రభుత్వ హయాంలో కోవిడ్‌తో ప్రపంచ ఆర్థికవ్యవస్థలన్నీ కుదేలైనా క్రమం తప్పకుండా రైతులకు రైతు భరోసా అందించాం. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సీజన్లో రైతు భరోసా చెల్లించాం. ఈ విధంగా 53.58 లక్షల మంది రైతులకు రూ.34,288 కోట్లు పెట్టుబడి సహాయం చేశామని పేర్కొన్నారు.

## రాష్ట్రానికి మరో రెండు రోజులు వర్ష సూచన..!

మొదటి పేజీ తరువాయి



ఉపరితల ఆవర్తనం, బలమైన నైరుతి రుతుపవనాల కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉంది. ఈ మేరకు వర్షం కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వానలు కురిసే సమయంలో బయటకు వెళ్లకపోటమే ఉత్తమమని అధికారులు సూచించారు. ఇక రాజధాని హైదరాబాద్ నగరం విషయానికొస్తే.. ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంటుందని చెప్పారు. సాయంత్రం తర్వాత జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. నగరంలో కొద్ది రోజులుగా సాయంత్రం, రాత్రి వేళల్లో వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో జల్లులు పడుతున్నాయి. మధ్యాహ్నం కాస్త ఎండగా అనిపించినా.. సాయంత్రానికి వాతావరణం చల్లబడి వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని కొమురంభీం, మహబూబాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి, మహబూబ్‌నగర్, మంచిర్యాల, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. కొమురంభీం జిల్లా తిర్యాలలో 5.65 సెం.మీ, మహబూబాబాద్ జిల్లా గార్లెలో 5.47 సెం.మీ, జగిత్యాల జిల్లా పెగడపల్లిలో 4.95 సెం.మీ, సూర్యాపేట జిల్లా అనంతగిరిలో 4.26 సెం.మీ, పెద్దపల్లి జిల్లా ధర్మారంలో 4.58 సెం.మీ, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో 4.02 సెం.మీ, యాదాద్రి-భువనగిరి జిల్లా ఆత్మకూర్-ఎంలో 3.85 సెం.మీ, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో 3.67 సెం.మీ, మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 3.62 సెం.మీ, సిద్దిపేట జిల్లా నంగనూర్‌లో 3.42 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.

## కోల్‌కతా హత్యాచార ఘటన..

మొదటి పేజీ తరువాయి




కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ దారుణం జరిగిన ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్‌ను పశ్చిమ బెంగాల్ ఆరోగ్య శాఖ ఆదివారం విధుల నుంచి తొలగించింది. సుదీర్ఘకాలంగా ఆసుపత్రి సుపరింటెంట్‌గా పనిచేస్తున్న డా. సంజయ్ వశిష్టను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాలేజీ డీన్ బుల్బుల్ ముఖోపాధ్యాయ్‌కు ఈ బాధ్యతలను అప్పగించింది మెడికల్ కాలేజీ సెమినార్ హాల్‌లో రక్తపు మడుగులో పడి ఉన్న బాధితురాలి మృతదేహాన్ని తొలుత గుర్తించారు. ఆ తరువాత పోస్టు మార్టంలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం జరిగినట్టు తేలిసింది. పోలీసులు నిందితుడిని శనివారం అరెస్టు చేశారు. మరోవైపు, ఈ ఉదంతం రాష్ట్రంలో పెను దుమారానికి దారి తీసింది. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మెడికల్ కాలేజీ విద్యార్థులు, వైద్యులు నిరసన చేపట్టారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించిందంటూ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. క్యాంపస్‌లో సెక్యూరిటీ పెంచాలంటూ తాము గతంలో చేసిన అనేక అభ్యర్థనలు బుట్టదాఖ లయ్యాయని వాపోయారు. మరోవైపు, ఘటనపై స్పందించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దర్యాప్తును వేగవంతం చేయాలని డిమాండ్ చేసింది. ఘటనకు బాధ్యులను 48 గంటల్లోపు అరెస్టు చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించింది. నేరం, దానికి దారి తీసిన పరిస్థితులపై నిష్పాక్షిక దర్యాప్తు జరగాలని డిమాండ్ చేసింది. మహిళా డాక్టర్ల భద్రత పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరింది. కాగా, నిందితుడు సంజయ్ రాయ్‌పై అత్యాచారం, హత్య సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అతడు ఆసుపత్రికి చెందిన వ్యక్తి కాదని, తరచూ ఆ పరిసరాల్లో కనిపించేవాడని దర్యాప్తులో తేలింది. నిందితుడికి ఎట్టిపరిస్థితుల్లో మరణ శిక్ష పడేలా చూస్తామని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ఘటనపై స్పందించిన బీజేపీ, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వ్యవస్థ విఫలమైందంటూ అధికార టీఎంసీని దుయ్యబట్టింది.

# హార్టికల్చర్ కార్మికులకు మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి. సిఐటియు

## జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య డిమాండ్.



హసన్ పర్తి మండలం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** హనుమకొండ: గ్రేటర్ వరంగల్ హనుమకొండ మున్సిపల్ కార్పొరేషన్ లో రోడ్ల మీద ఉన్న డివైడర్లలో, నర్సరీలలో సుమారు 200 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి కేవలం 11,500 మాత్రమే ఇవ్వడం జరుగుతుంది.అవి కూడా అతికొద్దిమందికి జీతాలు బ్యాంకు ద్వారా పొందుతున్నారు, మెజార్టీ వారికి డ్వాక్రా గ్రూపు ఆర్ పి ల ద్వారా ఇవ్వడం వల్ల, వారు ఒక్కొక్క కార్మికుల నుండి ప్రతి నెల 500 రూపాయలు కట్ చేసి ఇవ్వడం జరుగుతుంది. అసలే వచ్చేది అతి తక్కువ వేతనాలు, అందులో 500 ఆర్పీలు కటింగు. ఇది చాలా అన్యాయం కావున అందరికీ బ్యాంకు ద్వారానే వేతనాలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో హనుమకొండ కాజీపేట మండలాలకు చెందిన హార్టికల్చర్ కార్యకర్తల సమావేశం అల్లం సాంబలక్ష్మి అధ్యక్షతన జరిగింది.ఈ యొక్క సమావేశానికి సిఐటియు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు అనుబంధం) ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికుల సమస్యలు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంగాని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మికులను, రకరకాల పేర్లతో విడగొట్టి, కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని టి ఉప్పలయ్య విమర్శించారు. కార్పొరేషన్ లో పనిచేసే కార్మికులందరికీ ఒకే రకమైన వేతనాలు చెల్లించకుండా, పారిశుధ్య కార్మికులకు ఒక రకమైన జీతాలు, స్వచ్ఛ ఆటో కార్మికులకు ఒకరకంగా, మలేరియా కార్మికులకు మరొక రకంగా, హార్టికల్చర్ కార్మికులకు ఒకరకంగా, 452 మంది కార్మికులకు మరోరకంగా, ఇలా కార్మికులను విడగొట్టి తక్కువ వేతనాలతో పని చేయిస్తూ, కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, విమర్శించారు. హార్టికల్చర్ కార్మికులకు ఇచ్చేది కేవలం 11500 /లు, అందులో 500 కటింగు, ఈ జీతాలు కూడా మూడు నెలలకు ఓసారి,రెండు నెలలకు ఒకసారి ఇవ్వడం వల్ల కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారనివి మర్శించారు. అదేవిధంగా మన ప్రక్క జిల్లా కరీంనగర్ కార్పొరేషన్ లో ఇదే హార్టికల్చర్ కార్మికులను హరితహారం పేరుతో, కాంట్రాక్టర్ ద్వారా పనిచేస్తూ, 15,500 /రూ. లు ఇస్తున్నారు. కనీసం ఆ విధంగానైనా ఇవ్వడం లేదు. వాస్తవంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనిచేసే అన్ని రకాల కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 2021లో ప్రకటించిన 11వ పిఆర్సి ప్రకారం 15,600, మధ్యలో 2022 మే ఫస్ట్ న పెంచిన వెయ్యి రూపాయలతో కలుపుకొని 16,600 ఇవ్వాల్సి ఉండగా, కేవలం 11,500 వారి ముఖాన్ని కొట్టి కార్మికులతో ఎట్టి చాకిరి చేయిస్తున్నారని, వెంటనే వీరికి కరీంనగర్ లో ఇస్తున్నట్టుగా 15,500 ఇవ్వాలని, అవి కూడా బ్యాంకు ద్వారా నెల నెల జీతాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. లేనట్లయితే నగరవ్యాప్తంగా హార్టికల్చర్ కార్మికులందరినీ సమీకరించి కార్పొరేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాల్సి వస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు టీ ఉప్పలయ్య హెచ్చరించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ కార్మికులు డి స్వప్న, ఎం సునీత, జి కవిత, కే రమాదేవి, యు అశ్విని పి రాధిక. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రను జయప్రదం చేయండి



అమరచింత /ఆత్మకూర్ **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** నేడు మక్తల్ పట్టణంలో జరిగే రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రను జయప్రదం చేయాలని అమరచింత ఆత్మకూర్ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మక్తల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్ అమరచింత మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు అరుణ్ కుమార్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా స్థానిక మీడియాతో మాట్లాడుతూ మల్లికార్జున గారికి ఆదేశాల మేరకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర నేడు మక్తల్ పట్టణానికి చేరుకుంటుందని ఈ యాత్రను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల కు,కార్యకర్తలకు వివిధ గ్రామాల,విభాగాల

**నాయకులు ఈ యాత్రకు తరలిరావాలని కోరారు.**

ఉదయం 9:00 గంటలకు కృష్ణ బ్రిడ్జ్ టై రోడ్ నుండి రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర ను మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారి చేతుల మీదుగా యాత్ర ప్రారంభించడం జరుగును, ఇట్టి యాత్ర కర్ణాటక రాష్ట్రం సరిహద్దు గల రాయిచూర్ నుండి మొదలుకొని తెలంగాణ రాష్ట్రం సరిహద్దు మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం కృష్ణ బ్రిడ్జ్ టై రోడ్ నుండి మొదలుకొని మాగనూర్ మండల కేంద్రం, మక్తల్ పట్టణ కేంద్రం, మక్తల్ మండలంలోని ఉప్పరపల్లి, లింగంపల్లి, మాద్వార్, చిన్న పొర్ల, ఉట్కూర్ మండలం కేంద్రం, తిప్రస్ పల్లి, సింగారం నారాయణపేట జిల్లా కేంద్రం వరకు రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర భారీ మోటర్ వెహికల్( టు వీలర్ )ర్యాలీ నిర్వహించడం జరుగును, ఇట్టి ర్యాలీ కార్యక్రమంలో భారీ ఎత్తున అమరచింత మండల, పట్టణ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు 8:00 గంటల వరకు విచ్చేసి ఎమ్మెల్యే నివాసం నుండి 9:00 గంటల వరకు కృష్ణ బ్రిడ్జ్ కు చేరుకోవాలని కోరారు.

## గురుకులాల విద్యార్థుల మరణాలు ఇక ఆగవా పట్టించుకోని ప్రభుత్వం

### చోద్యం చూస్తున్న అధికారులు నామమాత్రంగా పనిచేస్తున్న ప్రిన్సిపాల్ చాతల్ల సదానందం



హసన్ పర్తి మండలం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** పూజ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల/కళాశాల ఆసిఫాబాద్ లో 10వ తరగతిలో విద్యను అభ్యసిస్తుంది గత 10 రోజులనుండి జ్వరం,కాళ్ళు చేతులు,గుంజడం, వలన వివిధ దవాఖాన లో చికిత్స చేయించారు అయినను జ్వరం తగ్గక పోవడంతో నిన్నటి రోజున హైదరాబాద్ తీసుకెళ్ళుచుండగా మార్గమధ్యలో మరణించారు అలాగే కొయ్యడ కార్తీక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ములుగులో 9వ తరగతి చదువుతోంది భవనంపై నుంచి పడడం వలన వెన్నుపూస బొక్క,పక్కటి వెముక విరిగి ప్రస్తుతం నిమ్స్ దవాఖాన హైదరాబాద్ లో చికిత్స పొందుతుంది. పిల్లలు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు అయి గొప్ప గొప్ప స్థాయిలో ఉంటారని కళలు కంటున్న తల్లిదండ్రులకు కళలు ఆవిరై పోతున్నాయి, తల్లితండ్రుల ఆశలు ఆడి ఆశలు అవుతున్నవి. ఎన్ని జరుగాలే మా పిల్లల చావులు ఇక ఆగవా, మరణాలు, ఈ చావులకు పులిస్టాప్ లేదా! వివిధ గురుకులాల్లో ఈ సంవత్సరం సుమారుగా 36 మంది విద్యార్థులు మరణించారు. మా తల్లితండ్రులకు,బరోసా ఏది? ఇటు ప్రభుత్వమా? అటు ఉన్నత అధికారులా? మీ పిల్లలకు ఒక న్యాయం మా పిల్లలకు ఒక న్యాయమా ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం అండి. హై కోర్టు న్యాయమూర్తి తో సిబిఐతో పూర్తిగా విచారణ జరిపించి, మా పిల్లల మరణాలకు కారణమవుతున్న వారిని వెంటనే ఉద్యోగం నుండి బర్తరాఫ్ చేయాలి, చట్ట పరంగా కటినంగా శిక్షించాలి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని పి పి ఎల్ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా తల్లితండ్రుల ఆధ్వర్యంలో పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు,ఉద్యమా చేస్తామని హెచ్చరికలు జాడిచేస్తున్నాను.

## సందేశం ప్రచారానికే పరిమితం ... ఆచరణకు కాదు







నార్పల **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** హితోపదేశాలు, సందేశాలు చెప్పడానికి, ప్రచారం చేసుకోవడానికె కానీ ఆచరణకు కాదనటానికి సాక్ష్యంగా గూగూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఓ దృశ్యం నిదర్శనంగా నిలుస్తోంది. నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం పేరిట ప్రచారం బోర్డు లో స్వచ్ఛమైన గాలి, నీరు భావితరాలకు అందిద్దాం అంటూ సందేశం రాశారు. ఈ ప్రచార బోర్డు కు ప్రక్కనే మొక్కలు నాటి నీరు పోయడం మాత్రం మరచిపోయారు. మొక్కలు మాత్రం మాకు నీటి చుక్క అందించండి మహాప్రభో అన్నట్టు సందర్శకులకు దీనంగా వేడుకుంటున్నట్లు కనిపిస్తున్న మొక్కలు. గూగూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని దృశ్యం.

## పెరిగే ధరలకు అనుగుణంగా కూలీలకు కూలి రేట్లు పెంచాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్




అమరచింత **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని వనపర్తి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అమరచింతలో ఆదివారం వ్యవసాయ కూలీలతో అజయ్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా జాతీయ కనీస వేతనాల బోర్డు ప్రతి సంవత్సరం పార్లమెంట్ ఆమోదానికి పంపాలి కానీ బిజెపి అధికారంలోకి వచ్చాక ఇది అమలు కావడం లేదని విమర్శించారు 2018లో కనీసం వేతనం రోజు కూడా 375గాసిఫార్సు చేస్తే కేవలం 178గా ఆమోదం తెలిపారని దుయ్యబట్టారు కనీస వేతనాలుపెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన తుంగలో తొక్కారని దుయ్యబట్టారు అత్యధిక కూలి హర్యానాలో 350 రూపాయలు ఉంటే తెలంగాణలో మాత్రం 300 ఉందని విమర్శించారు అదేవిదంగా దేశం లో అందులోనూ ఆడ మగవారికి కూలీలలో చాలా వ్యత్యాసం ఉన్నదని మగవారికి 483 ఉంటే మహిళలకు 333 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు స్త్రీ.పురుషుల కూలిరేట్లలో 60 శాతం వ్యత్యాసం ఉందని వివరించారు. దేశంలో అతి తక్కువ కూలి బిజెపి పార్టీ అధికారంలో ఉన్న గుజరాత్ లో కేవలం 240 ఉన్నదని ఈ వేతనాలను వెంటనే సవరించి పెరిగిన ధరలు కనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి 12,000 ఇస్తామన్న కాంగ్రెస్ హామీ నిలబెట్టుకోవాలని. ఆసరా పెన్షన్లను రెట్టింపు చేయాలని. రైతు భరోసా కు వెంటనే నిధులు కేటాయించి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అమలుపరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కూలీలు సాయమ్మ. సంతోషమ్మ శిరీష. అరుణ శాంత. అరుణ విజయ. కిషోరి సంధ్య. దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండలం భారతీయ జనతా పార్టీ అత్యవసర సమావేశం కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది



జీలుగుమిల్లి **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భ గూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం బిజెపి గ్రామ అధ్యక్షుడు కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆగస్టు 13 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొరగం వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాద్, మండల అధ్యక్షులు, కొండపల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు, పులగం సుబ్బారెడ్డి, యు శ్రీనివాస్, గుజ్జు ప్రసాద్, కె రాము, కేతిరెడ్డి రాజకుమారి, బుగ్గల శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన పొన్నం అశోక్ గౌడ్





హసన్ పర్తి మండలం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తొలుత టిపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు కి ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ కొత్త కమిటీల నిర్వహణకు బాధ్యతలు ఇచ్చినందున టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సమక్షంలో వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు చేతుల మీదుగా బాధ్యత పత్రమును అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు :ఎస్సై బి.సురేష్



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అమరచింత ఎస్సై సురేష్ హెచ్చరించారు ఆదివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ అమరచింత మండల ప్రజలకు, విద్యావంతులకు, యువతకు, అన్ని పార్టీల నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత కొంత కాలంగా పోలీసులు వివిధ రూపాలలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పినా ఎవ్వరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదన్నారు. కొంతమంది ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారు, మైనర్ బాలలకు వాహనాలను ఇస్తున్నారు, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం, రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గురి చేస్తున్నారు. కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. అందరికీ పోలీస్ వారి హెచ్చరిక లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారిపై చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేని బండ్లను సీజ్ చేస్తామన్నారు. మండల ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.

## దిప్పకాయల పాడు బల్లే లక్ష్మి మరణించడంతో జ్ఞాపకార్థంగా జనసేన తరపున వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



కొయ్యలగూడెం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడు గ్రామంలో గత సంవత్సరం యాక్సిడెంట్లో చని పోయిన టువంటి జనసేన వీర మహిళ బల్లె లక్ష్మీ సంవత్సరీకానికి నేడు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కరాటం సాయి మండల అధ్యక్షులు తోట రవి కోయిలగూడెం టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీను ఏపూరి సతీష్ పాల్గొనడం జరిగింది.. బల్లె రమణగారు భర్త జనసేన పార్టీ తరపున లక్ష్మీ జ్ఞాపకార్థం కోసం బహుకరించిన వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళ పాల్గొన్నారు..

## ఆటో యూనియన్ల జె ఏ సి ధక్షణ తెలంగాణ జిల్లాల జోన్ -1 ఇంచార్జీగా మాతంగి శివరాజ్ నియామకం...





రామగుండం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** ఆటో కార్మికులను భవిష్యత్ పోరాటాలకు సిద్ధం చేయడం కోసం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ఆటో యూనియన్ల సమావేశంలో పెద్దపల్లి జిల్లా కు చెందిన మాతంగి శివరాజ్ ను ధక్షణ తెలంగాణ జిల్లాల జోన్ -1 ఇంచార్జీగా నియమిస్తున్నట్లు ఆటో యూనియన్ల జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ తెలిపారు.ధక్షణ తెలంగాణ జిల్లా లోని జిల్లా కమిటిలు,మండల కమిటిలు,నియోజకవర్గ ఇంచార్జీల ను నియమించాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు ఆటో కార్మికులను సిద్ధం చేయాలని,ఈ నెల 25న. వరంగల్ లో జరిగే ఆటో యూనియన్ల జె ఏ సి రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంను విజయవంతం చేయాలని, నియామక ఉత్తర్వులో మాతంగి శివరాజ్ ను మంద రవికుమార్ ఆదేశించారు.ఈ సందర్భంగా మాతంగి శివరాజ్ మాట్లాడుతూ,ధక్షణ తెలంగాణ జిల్లాల జోన్ -1 ఇంచార్జీగా ఈ బాధ్యత అప్పగించి నందుకుగాను మంద రవికుమార్ కి, సహకరించిన తోటి మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ,ఎల్లవేళలా అటో కార్మికుల కొరకు వారి సమస్యలపై ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

## కొయ్యలగూడెం జూనియర్ కళాశాల సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ 1980.1983 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ముఖ్యఅతిథి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



కొయ్యలగూడెం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 1980-1983 సంవత్సరకాల పూర్వ విద్యార్థులు చేసినటువంటి సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ ఆహ్వానం మేరకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి పాల్గొని శ్రీ సరస్వతి దేవి విగ్రహావిష్కరణ చేయడం జరిగింది... చిర్రి బాలరాజు ప్రసంగిస్తూ విద్య అనేది రెండు రకాలగా అవసరం ఉంటుందని. 1.జీవనోపాధి ఎలా కల్పించుకోవాలో నేర్పేది విద్య .2. ఎలా జీవించాలో నేర్పించేది విద్య.. అని ఎమ్మెల్యే బాలరాజు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు పూర్వ విద్యార్థులు కలిసి పోలవరం శాసనసభ్యులు బాలరాజు ని ఘనంగా సత్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో విగ్రహ శిల్పి శ్రీనివాస్ మరియు స్థలదాత కొల్లూరి రవీంద్ర ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట రవి పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్ బిజెపి జిల్లా మోర్చా నిర్మల కిషోర్ జిల్లా జనసేన జాయింట్ సెక్రెటరీ పాదం నాగకృష్ణ జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ చోడిపిండి సుబ్రహ్మన్యం, పరింపూడి పంచాయతీ ప్రెసిడెంట్ ముప్పిడి చినబాబు మండల ప్రధాన కార్యదర్శిలు ఏపూరి సతీష్, ప్రగడ రమేష్,మండల కార్యదర్శి గోలిశెట్టి శ్రీనివాస్ సీనియర్ నాయకులు దుగ్గిన శ్రీను మేకల తేజ,బిల్లూరి కిరణ్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది,పూర్వ విద్యార్థులు,అధికారులు మరియు ప్రజా నాయకులు పాల్గొన్నారు..

# సింగరేణి లో 2023-24. వార్షిక లాభాలను ప్రకటించి కార్మికులకు 40 % వాటా చేల్లించాలి....

టిజీల్ బికె ఎస్-ఐ ఎఫ్ టి యు ప్రతినిధి బృందం లాభాల వాట పై, సి ఎం డీ బలరాం నాయక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది....



రామగుండం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి ఎం డీ బలరాం నాయక్ ని కలిసి 2023-24. సింగరేణి వార్షిక లాభాలను ప్రకటించి కార్మికులకు 40 శాతం వాట ఇవ్వాలని కోరుతూ టిజీల్ బికె ఎస్-ఐ ఎఫ్ టి యు ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం లో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఐ కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్ పాల్గొన్నారు. సింగరేణి కంపెనీ 2023-24. వార్షిక లాభాలను ప్రకటించాలని, ఇందులో నుండి 40% కార్మికులకు వాటాగా చెల్లించాలని డిమాండ్ చేశారు, కంపెనీలో పర్మినెంట్ కార్మికుల తో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు కూడా పనిచేస్తున్నారు. ఈ లాభాల్లో వాటా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో లాభాల వాటా ను చెల్లిస్తున్నారు. ఈ సారి వార్షిక సంవత్సరం ముగిసి 5 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు కంపెనీ సాధించిన లాభాలను ప్రకటించలేదని, వెంటనే కంపెనీ సాధించిన వార్షిక లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# మార్వాడీల కావిడి యాత్ర ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట , **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :**రాజస్థాన్ నుండి వివిధ వ్యాపారాల నిమిత్తం జగ్గంపేట వలస వచ్చి ఇక్కడే స్థిరపడిన మార్వాడీలు ప్రతి సంవత్సరం కాశీ కావిడి యాత్ర నిర్వహిస్తారు. జగ్గంపేట వేణుగోపాల స్వామి గుడి దగ్గర నుంచి సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయం వరకు గంగా గోదావరి జలాలు కావిడి భుజానికి ఎత్తుకొని యాత్ర చేస్తూ పాదయాత్రగా వెళ్తున్న మార్వాడీలను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వారిని అభినందించి వారితో పాటు కావిడి కొద్ది దూరం మోయడం జరిగింది. ఈ సందర్భంగా మార్వాడీలు మాట్లాడుతూ శివ, కేశవలకు గంగానది జలాలతో అభిషేకించడానికి ముందుగా జగ్గంపేటలో విష్ణుమూర్తికి అభిషేకించి పూజలు చేసి అక్కడి నుండి సామర్లకోట భీమేశ్వర స్వామి వారికి అభిషేకించడానికి ఈ కావిడి యాత్ర చేస్తున్నామని ఈరోజు మేము చేస్తున్న ఈ దైవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొనడం అభినందనీయమని ఆ భగవంతుని ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, వేములకొండ జోగారావు, భారత్ మాలి, అధిక సంఖ్యలో మార్వాడీలు పాల్గొన్నారు.

# ఓసిపి 5లో పాత మిషనరీ ని తొలగించి కొత్త వాటిని తెప్పించండి....

-బేస్ వర్క్ షాప్ కు షెడ్ నిర్మించి సౌకర్యాలు కల్పించాలి.....

-రక్షణ చర్యలు చేపట్టకుండా యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి తీయాలనుకోవడం సరైంది కాదు....

-సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య...



రామగుండం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :**సింగరేణి లో రక్షణ చర్యలు చేపట్టకుండా యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం సరైంది కాదని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలు జరుగకుండా యాజమాన్యం మెరుగైన రక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. సింగరేణి లో గత మూడు సంవత్సరాలుగా రక్షణ పై యాజమాన్యం సమావేశం నిర్వహించకపోవడం వల్ల కార్మికులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఓసిపి 5 లో నడిచే మిషనరీ అంతా కాలం చెల్లిందని, తరచూ రిపేరు లతో వాటిని నడిపె ఆపరేటర్లు బ్రేక్ డౌన్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని, బొగ్గు ఉత్పత్తి కి నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. పాత వాటి స్థానంలో కొత్త మిషనరీ తెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓసిపి 5 లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు గండి ప్రసాద్, చంద తిరుపతి, రాయుడు శ్రీనివాస్, ఎ. రాజిరెడ్డి, సోమ నర్సయ్య, భక్తి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పెదకాకాని సిఐగా నారాయణస్వామి .



పొన్నూరు **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పెదకాకాని సిఐ గా టి.పి. నారాయణస్వామి ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిఐ నారాయణస్వామి విఆర్ నుంచి పెదకాకాని బదిలీపై వచ్చినట్లు మీడియాకు తెలిపారు. స్టేషన్ పరిధిలోని ఎటువంటి గొడవలు, గంజాయి, పేకాట అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సిబ్బంది సహకారంతో అణిచివేస్తానని ఆయన పేర్కొన్నారు. సిఐ నారాయణస్వామిని స్టేషన్ సిబ్బంది స్వాగతం పనికి పుష్పగుచ్చాలు అందించారు.

# కాంట్రాక్టు కార్మికుల కు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని అన్ని బ్యాంకుల కు వర్తింపజేయాలి...

-మెడికల్ టెస్ట్ ల పేరుతో కాంట్రాక్టు కార్మికుల ను వేధింపులకు గురి చేయొద్దు

,సిఎంపిఎఫ్ స్లిప్ లు ఇవ్వాలి....

-కార్మికుల జీతాల నుంచి రికవరీ చేసిన సిఎంపిఎఫ్ డబ్బుల ను డిపాజిట్ చేయాలి....

-సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ..




రామగుండం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రవేశ పెట్టిన యాజమాన్యం కు అభినందనలు తెలుపుతున్నామని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని యాజమాన్యం ప్రవేశపెట్టినందుకు కాంట్రాక్టు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కాని ఇట్టి సౌకర్యం కేవలం హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు లో ఖాతా ఉన్న కాంట్రాక్టు కార్మికుల కు వర్తిస్తుందని యాజమాన్యం పేర్కొనడం సరిగా లేదని, దీని వల్ల ఈ బ్యాంకు లో ఖాతా లేని వారికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు, కనుక ఇది అన్ని బ్యాంకుల లో ఖాతా ఉన్న కాంట్రాక్టు కార్మికుల కు ఇట్టి ప్రమాద బీమా సౌకర్యాన్ని వర్తించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల ను మెడికల్ టెస్ట్ ల పేరుతో వేదింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కంపెనీ లో పని చేస్తున్న పర్మనెంట్ కార్మికులు తీవ్ర అనారోగ్యాలకు గురైన వారు, ప్రమాదాల్లో గాయపడ్డ వారు కాళ్ళు, చేతులు విరిగి, కండ్లు కనపడక, చెవులు వినపడక సరిగా విధులు నిర్వహించలేని వారిని మెడికల్ అన్ పిట్ చేయమంటే చేయకుండా యాజమాన్యం ఊడిచె పని, తుడిచే పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను మెడికల్ టెస్ట్ ల పేరుతో పని లో నుండి తీసెస్తామని బెదిరింపు లకు గురి చేయడం సరైంది కాదని, ఇట్టి విధానాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కు ఇంత వరకు సి.ఎం.పి.ఎఫ్ చిట్టీలు ఇవ్వలేదని, కొంత మంది కి సిఎంపిఎఫ్ రికవరీ ఐనా డిపాజిట్ చేయలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కాంట్రాక్టు కార్మికుల కు సి.ఎం.పి.ఎఫ్ చిట్టీలు ఇవ్వాలని, అదేవిధంగా చాలీచాలని జీతంతో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు కందుకూరి రాజారత్నం, మద్దెల దినేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూపతిపాలెం గురుకుల పాఠశాల నూతన కమిటీకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభినందన



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** స్థానిక తెలుగుదేశం పార్టీకార్యాలయంలో నూతనంగా ఎన్నికైన భూపతిపాలెం గురుకుల పాఠశాల చైర్మన్ గల్లా రామచంద్రరావు ( రాము) వైస్ చైర్మన్ అందే శివ వెంకట దుర్గ రాజీవ్, కమిటీ సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో డార్మెంటరీ, భోజనశాల, మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని, కళాశాల ఆవరణలో గల లైట్లు వెలగడం లేదని కనీస అవసరాలు అయినా విద్యుత్తు సరఫరా సరిగా ఉండటం లేదని, బోధన, బోధనేతర సిబ్బంది తక్కువగా ఉండవల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా రహదారి సౌకర్యం కూడా అధ్వానంగా ఉందని విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతే ఆసుపత్రికి వెళ్లేందుకు ఒక వాహనాన్ని కూడా ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎమ్మెల్యే నెహ్రూ తొందర్లోనే సమస్యలని పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు డీ. లోవ ప్రసాద్, ఎన్ వెంకన్న బాబు, సిహెచ్ నాగరాజు, పి వీరబాబు, టీ .ఆనంద్, ఐ రాజు, టి అప్పలరాజు, కే గంగ వేణి, బి బాబి, దాసరి దేవి తదితరులు పాల్గొన్నారు.



# పొన్నూరు రూరల్ ఎస్సై భార్గవ్ నగరం బదిలీ.

పొన్నూరు **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్ బాపట్ల జిల్లా నగరం పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా బాపట్ల జిల్లా నగరం పోలీస్ స్టేషన్ కు బదిలీ అయినట్లు ఆయన ఆదివారం మీడియాకు తెలిపారు. ఇప్పటివరకు సహకరించిన పొన్నూరు ప్రజలకు ప్రధానంగా మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# "నల్ల వజ్రం కీర్తి పురస్కారం 2024 అవార్డు అందుకున్న గోలివాడ చంద్రకళ గంగపుత్ర...



రామగుండం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :**' నల్ల వజ్రం" కీర్తి పురస్కారం 2024 అవార్డు అందుకున్న గోలివాడ చంద్రకళ గంగపుత్ర. సామాజిక సేవలో గత 25 సంవత్సరాలుగా మహిళా అభ్యుదయానికి, పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషికి గుర్తింపుగా తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు సంకె రాజేష్ వారిచే, రామగుండం పోలీస్ కమీషనరేట్ ఏసీపీ ప్రతాప్ , ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, సుంకె రాజు, నేత , డాక్టర్ గూడ సాయి చందర్, తారా ఆర్ట్స్ అకాడమీ అవార్డుల కమిటీ గోలివాడ చంద్రకళ గంగపుత్ర కి నల్ల వజ్రం కీర్తి పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగింది.

# కొత్తపేటలో బోనాల ఉత్సవాలు పలహార బండి ఊరేగింపు భారీ సంఖ్యలో భక్తులు



కొత్తపేట **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి కొత్తపేట్ లో అంగరంగ నిర్వహించినటువంటి బోనాల పండుగ కార్యక్రమంలో రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మిత్రులతో కలిసి అమ్మవారి తొట్టెల ఊరేగింపు పలహార బండి పోతరాజుల విన్యాసాలతో ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం జరిగింది దీనికి ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి సంబరాలు జరుపుకుంటున్న కొత్తపేట ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల్లో నుండి భక్తులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అమ్మవారి ఆశీస్సులు ప్రజల మీద ఉండాలని కోరారు

# జగ్గంపేట, కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాలలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న జ్యోతుల లక్ష్మీదేవి




కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** జగ్గంపేట మండలంలో రెండవ రోజు మొక్కులు తీర్చుకునే కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కోడలు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి ఆదివారం జగ్గంపేట మండలం క్లస్టర్ ఇంచార్జ్ జీను మణిబాబు క్లస్టర్ లో గల జగ్గంపేట, కాట్రావులపల్లి, నగరం గ్రామాలలో పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు చీర, సారె సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో తన మావయ్య జ్యోతుల నెహ్రూను ఎమ్మెల్యేగా గెలిపించిన సందర్భంగా తాను ఎన్నికల్లో మొక్కుకున్న మొక్కులు చెల్లించుకుంటున్నానన్నారు. ఇప్పటికే గోకవరం, గండేపల్లి మండలాల్లో ఆలయాలను సందర్శించానని జగ్గంపేట మండలంలో రెండో రోజు గ్రామాల్లో ఆలయాలను దర్శించుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ముసిరెడ్డి నాగేశ్వరరావు, వేములకొండ జోగారావు, సుంకర సీతారామయ్య, వెన్న వీరబాబు, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, తాతినేని నాగేశ్వరరావు, వైభోగుల కొండబాబు యాదవ్, జనసేన..తెలుగుదేశం.. నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే



హసన్ పర్తి మండలం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని గోపాలపురం చెరువు కబ్జాకు గురవుతున్న సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరి పూర్ణచందర్, ఎల్ఐసి ప్రభాకర్, గడ్డం విష్ణు,మహేందర్, ఇమ్మడి రాజేంద్ర ప్రసాద్, మహిళా నాయకురాలు అనిత, గోడిశాల సంధ్య, వినోద, యూత్ నాయకులు మరియు పలు కాలనీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి....

టి. శ్రీనివాస్ ఐఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి...



రామగుండం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ లేబర్ కోడ్ లను వారికి అనుకూలంగా సవరణ చేస్తూ, కార్మిక వర్గాన్ని విస్మరిస్తున్నారని ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ అన్నారు. హైదరాబాదులోని మార్క్స్ భవన్ లో ఆదివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సమావేశం ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా టి .శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ. దేశంలో మోడీ ప్రభుత్వం గతం నుండే కార్మిక వర్గ అన్ని రకాల హక్కులను నిరాకరిస్తూ, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఒక్కొక్కటి కార్పొరేట్ల వశం చేస్తున్నారని అన్నారు. జాతీయ కార్మిక సంఘాలు కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని, అనేక సమ్మెలు నిర్వహించిన ఆల్ ఇండియా లెవెల్ లో డిమాండ్స్ అన్ని యధావిధిగా పెండింగ్ లో ఉన్నాయని ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే అమలుకు పూనుకోబోతున్నారని, వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించడను విమర్శించారు. కార్మిక చట్టాలు ఉన్న ఆ హక్కులు తమకు వర్తిస్తాయో లేదో తెలియని పరిస్థితిలో కార్మిక వర్గం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా, వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, వీరందరిని పర్మినెంట్ చేయాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని అన్నారు. వీరు చాలీచాలని జీతాలతో నలిగిపోతున్నారని, కనీస వేతనాలను 26 వేలకు అమలు చేయడం లేదని, దేశంలో 90% పైగా ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్నారని అన్నారు. క్రిమినల్ చట్టాలను జూలై 1 నుండి అమలు చేస్తున్నారని వలసవాద చట్టాల కంటే భయంకరంగా ఉన్నాయని అన్నారు. న్యాయవ్యవస్థ కంటే పోలీసులకే అధికారం ఎక్కువగా ఇచ్చారని దీనితో ప్రజలు, ఉద్యమకారులు, సంఘాల పై తీవ్ర ప్రభావం పడనుందని ఆవేదన వ్యక్తం చేసారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కార్మిక వర్గానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది.ఆ హామీల అమలుకై, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించనున్నామని తెలియజేశారు. ఆగస్టు 15 నుండి 30 వరకు ప్రచార క్యాంపెన్ లు, సెప్టెంబర్ 1 నుండి 20 వరకు ప్రాంతీయ సదస్సులు, సెప్టెంబర్ 27న చలో హైదరాబాద్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్, ఉపాధ్యక్షులు అరుణ, భూమన్న, గంట నాగయ్య, సారంగపాణి, సూర్యశివాజీ, ఎం.డి.చాంద్ పాషా, ఎ.వెంకన్న,ఈ. నరేష్, ఆకుల రామన్న, దాసరి మల్లన్న, బ్రహ్మానందం, ఐ.వెంకన్న, డి.ప్రసాద్,అశోక్, గౌని నాగేశ్వరరావు, శివకుమార్, టి.శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నిత్య పూజలకు నోచుకోని మొట్లంపల్లి ఆంజనేయస్వామి



ఆత్మకూరు (వనపర్తి జిల్లా) **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** మొట్లంపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి నిత్య పూజలకు దూరమై రెండు సంవత్సరాలు గడుస్తోంది. గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజారి లేక ధూపదీప నైవేద్యాలు కరువయ్యాయి. గత రెండు సంవత్సరాలుగా పూజలు నిర్వహించ కపోవడంతో గుడి బోసిపోయింది. గుడిలో పూజారికి జీతాలు ఇచ్చి స్వామికి నిత్య కైంకర్యాలు చేసేవారు. పూజారి లేకపోవడంతో గుడిలో దీపం పెట్టే వారే కరువయ్యారు. తెలంగాణ ప్రభుత్వం హిందూ దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలకు అలాగే పూజారులకు జీతాలు చెల్లిస్తోందని తమ గ్రామానికి కూడా ప్రభుత్వం పూజారి నియమించాలని గ్రామ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ఆంజనేయ స్వామి గుడిలో పూజారి నియమించి ప్రభుత్వం ధూపదీప నైవేద్యాలు ఎన్విరామంగా నడపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాద పూర్వకంగ కలిసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ .గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ ఎమ్మెల్యేగడ్డం ప్రసాద్ కుమార్ గారు హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానంలో వసతి మరియు దర్శనానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర శాసన సభ్యుల ఉత్తర్వులకు అర్హత కల్పించాలని వారికి మెమోరండం ఇవ్వడం జరిగింది.

## గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి...

### -రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి...
### -వర్షాకాలం కావడంతో రోగాల బారిన పడకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి....
### -ఐక్య స్వచ్ఛంద సంఘాలు....



రామగుండం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** రామగుండం నియోజకవర్గం ఐక్య స్వచ్ఛంద సంస్థల వేదిక ఆధ్వర్యంలో.. మార్కండేయ కాలనీలోని పల్లెర్ల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఐక్య స్వచ్ఛంద సంస్థల వేదిక అధ్యక్షులు మంచి కట్ల దయాకర్ హాజరై మాట్లాడుతూ. రామగుండం నగర పాలక సంస్థలు అనేకమైనటువంటి సమస్యలున్నప్పటికీ అవి నెరవేర్చడంలో సంబంధించిన అధికారులు విఫలమవుతున్నారని వారు అన్నారు. రామగుండం నియోజకవర్గంలో అనేకమంది నిరుద్యోగులు వివిధ ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటున్నారు. అందులో చాలామంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు ఉన్నారు. అప్పులు చేసి వివిధ ఉద్యోగాల కోసం పుస్తకాలతో కోచింగ్ సెంటర్లలో స్టీలు పడుతున్నారు. మన కార్పొరేషన్ పరిధిలోనే నిరుద్యోగుల కోసం, విద్యార్థుల కోసం సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరు తమ ఇంటి పన్ను లో లైబ్రరీ సెస్ కు ఎనిమిది శాతం పన్ను చెల్లిస్తున్నారని, కావున దానిలో భాగంగా ఈ ప్రాంతంలో నిరుద్యోగుల కోసం సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని మద్దెల దినేష్ పేర్కొన్నారు. మద్దెల దినేష్ మాట్లాడుతూ అదేవిధంగా వర్షాకాలం రావడంతో 50 డివిజన్లో ఎక్కడి చెత్త అక్కడే పేర్కొని ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లమీద గల్లీలలో పిల్లలు స్కూల్కు వెళ్తున్న, మహిళలు ఉద్యోగాలకు వెళ్తున్న, ఇతర పనుల మీద బయటికి వెళ్తే ఎక్కడ చూసినా కుక్కల బెడద ఉంటున్నప్పటికీ ప్రజలు బయటికి వెళ్దామంటే భయభ్రాంతులకు గురవుతున్నారని, వాటిని నిర్మూలించాల్సిన అవసరం మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన అధికారులపై ఉందన్నారు. అదేవిధంగా అన్ని డివిజన్లో రోడ్లు మొత్తం పూర్తిగా చెడిపోయి నడవనికే ఇబ్బందికరంగా ఉన్నదని అలాగే నూతన రోడ్లు వేయాలని, చెత్తాచెదారంతో నిండిపోయి పందులు స్వైర విహారం చేస్తున్న నగరపాలక సంస్థ పట్టించుకోకపోవడం బాధాకరమని గోలివాడ చంద్రకళ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్షాకాలం రావడంతో చిన్నాచితక పనులు చేసుకుంటున్న పూరి గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉందని, వారికి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో శిథిలావస్థకు చేరుకొని అనేక రకాలుగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని సందర్శించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తమని సుద్దాల అనూరాజ్ అన్నారు. రామగుండం నియోజకవర్గంలో పేద నిరుపేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అదే విధంగా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు నిలిచిపోయిన సందర్భంగా వారికి అండగా నిలవాలని, స్వచ్ఛంద సంస్థల సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు నసీమా, శ్రీదేవి, శిరీష, సుజాత, సరిత, మందల రామ దేవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓవైపు ఆకలి చావులు మరోవైపు అవమానాలు..!!

### -అడుగడుగునా జర్నలిస్టులకు అవమానాలు...!!
### -ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ల అహంకారానికి పరాకాష్ట...!!
### -ఒక ఘటన మరువక ముందే మరో ఘటన..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** హనుమకొండలో ఒక జర్నలిస్టు సోదరుడు చనిపోతే అంత్యక్రియల కోసం జనగామ కు వెళ్తున్న జర్నలిస్టులను దిగిపోమంటూ హెచ్చరిక... ఒకే బస్సులో ఎంతమంది వస్తారు అంటూ గొడవ పెట్టుకున్న డ్రైవర్ కండక్టర్... డ్యూటీలో లేకుంటే నీ సంగతి చూసే వాడినట్టు బెదిరింపులు... ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ జర్నలిస్టులను బెదిరించిన కండక్టర్... అరేయ్ వీడి పాస్ గుంజుకొని డిపో లో అప్పచెప్పు అక్కడ మాట్లాడదాం అంటూ బెదిరింపులు...... జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన జనగామ డిపో ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని టి యు డబ్ల్యూ జే ( ఐ జే యు ) డిమాండ్ ....



## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రేపల్లె **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** ప్రకాశం బ్యారేజీ నుండి సముద్రంలోకి వరద నీరు సుమారుగా మూడు లక్షల ఇరవై ఒక్క వేల క్యూసెక్కుల నీరు విడుదల కావడంతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు తెలియజేశారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కృష్ణా నదిలో 3. 21 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతుందని పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని ఆయన తెలియజేశారు ఎటువంటి ప్రాణా నష్టం జరగకుండా ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు మీరు వెంట రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## రావూరిపేటలో గోతులమయంగా ఆర్ అండ్ బి రహదారి



వేటపాలెం, **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** మండలంలోని రామన్నపేట పంచాయితీ రావూరిపేట ప్రాంతంలో వేటపాలెం వైపుకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి గోతులమయంగా మారిందని చిన్నపాటి వర్షానికి రోడ్లు మీద వర్షపు నీరు ఆగి బురదగా మారుతుందని వాహనదాలకు ఇబ్బందికరంగా ఉందన్నారు. రోడ్డు ప్రక్కన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరంతా రోడ్డుమీద నిలిచి దోమలు పెరిగే అవకాశం ఉందని అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న గోతులను మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. సింగిల్ రోడ్డు కావడంతో ఎదురెదురుగా ఆర్టీసీ బస్సులు వస్తే ట్రాఫిక్ ఇబ్బంది కూడా ఏర్పడుతుందని తమ సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

## నిర్మాణరంగంలో యువతకు మంచి అవకాశాలు ఉన్నాయి..!!



### -వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
### -మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** వికారాబాద్ మున్సిపల్ లోని ఆలంపల్లి మెయిన్ రోడ్డులో నవిద కన్స్ట్రక్షన్ నూతన కార్యాలయన్ని ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, అసిఫ్, శ్రీనివాస్ ముదిరాజ్, మల్లికార్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మొగల్తూరు ఎస్ఐగా వాసు బాధ్యతలు స్వీకరణ,



మొగల్తూరు,**ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** మొగల్తూరు ఎస్ఐగా జి.వాసు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత తూర్పుగోదావరి జిల్లా తాళ్ళపూడి ఎస్ఐగా విదులు నిర్వహిస్తున్న కె.వెంకరమణను మొగ ల్తూరు ఎస్ఐగా బదిలీ చేశారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ ఎత్తివేయడంతో వెంకట రమణను ఆచంటకు, కృష్ణా జిల్లా బంటుమిల్లి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జివాసును మొగల్తూరుకు బదిలీ చేయడం తో ఆదివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## మాజీ పిఎసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..!!



వికారాబాద్ **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శివారెడ్డి పేట్ పి ఎస్ సి ఎస్ మాజీ అధ్యక్షులు, నేనావత్ కిషన్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసనికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి మరియు వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ విశ్వనాథం సత్యనారాయణ ఈ సందర్భంగా కేక్ కట్ చేపించి పూలమాలలు మరియు శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, ఆసిఫ్, మల్లికార్జున్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాలతో పడకేసిన 13 వ వార్డు ప్రజలు

చొప్పదండి, **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** చోప్పదండి పట్టణం లోని 12,13 వార్డు పరిధిలోని ప్రజలు ఇంటింటికి విష జ్వరాలతో అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టణ మున్సిపల్ అధికారులు,సిబ్బంది పట్టించుకోవటం లేదని చొప్పదండి బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అద్యక్షుడు ప్రభాకర్ చార్యులు ఆరోపించారు.ఆయన మాట్లాడుతూ..వార్డు పరిశుభ్రత పత్తాలేకుండా పోయిందన్నారు.ఇంటింటికి చికేన్ గున్యా, డెంగ్యు లాంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు ఏదురుకోంటున్నారని,మురికి కాలువలు శుభ్రం చేయటంకాని,గడ్డి తొలగించటం కాని చేయటం లేదన్నారు.ఈ వార్డులలో గత వారం రోజుల నుంచి ఇంటికి ఇద్దరు ముగ్గురు జ్వరాల బారిన పడుతున్నారు ముఖ్యంగా మహిళలు కీళ్లు, ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్నారు. ఈ రెండు వార్డుల్లో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మురికి కాలువలు శుభ్రం చేసి గడ్డి తోలగించాలని అన్నారు బ్లీచింగ్ చేస్తు దోమలు నివారణ కు స్ప్రే చేయాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి..!!

### -ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో, నూతన కమిటీ, సభ్యత్వ నమోదు కార్యక్రమం..!!
### -ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్..!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి హాస్టల్ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ ,అరుణ్ కుమార్ అన్నారు ఆదివారం రోజున సాయంకాలం వేల ఎస్సీ హాస్టల్లో , బీసీ హాస్టల్, సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు అలాగే మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు వెంటనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల స్పందించి పరిష్కరించాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలను చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎస్సి బాలుల హాస్టల్ అధ్యక్షుడు హరిచరణ్, కార్యదర్శి విశాల్, బీసీ హాస్టల్ బాయ్స్ కమిటీ అధ్యక్షుడు ఆదిత్య, కార్యదర్శి సందీప్ ఈ కార్యక్రమంలో సమీర్, చందు, భాష, హరి ప్రసాద్, రామ్ చరణ్, నితిన్,శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగాతెలుగుదేశం పార్టీ బీసీ నేత వైభోగుల కొండబాబు యాదవ్ పుట్టినరోజు వేడుకలు

### హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో జగ్గంపేట కు చెందిన తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు సీనియర్ టిడిపి నాయకులు వైభోగుల కొండబాబు యాదవ్ పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా కొండబాబు యాదవ్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ అందరి తలలో నాలుకల ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న కొండబాబు యాదవ్ జగ్గంపేట యాదవుల అభివృద్ధి కూడా కృషి చేశారని ఎస్వీఎస్ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షులు మొరుకుర్తి రాజు, తోలేటి సూర్యనారాయణ, సాంబతుల చంద్రశేఖర్, అరటా పోలీస్, ఈడిశెట్టి కొండ,పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్.



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** వస్తాను నవాబుపేట మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ ఆయన మాట్లాడుతూ నవాబుపేట మండల పరిధిలోని ఉన్న గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అందరికీ అందుబాటులో ఉంటూ 24 గంటలు అందుబాటులో ఉంటాను అంటూ ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఉన్న ప్రజలందరికీ ఏ సమస్య వచ్చినా యధావిధిగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసినట్లయితే సమస్యలను సాల్వ్ చేయడానికి సిద్ధంగా ఉన్నానంటూ ఆయన అన్నారు. నవాబుపేట ఉన్న ప్రతి గ్రామంలో ఏ సమస్య ఉన్న 100కు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.

## విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు పోలీస్ శాఖ వారి హెచ్చరిక.

### మైనర్లకు వాహనాలు ఇచ్చి నా తల్లిదండ్రులకు కేసు నమోదు చేయబడును



నార్పల, **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంత్రం పాఠశాల నుండి వచ్చిన తర్వాత విద్యార్థులను బయట తిరగనీయరాదు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రుల పై కేసులు నమోదు, వాహనాలు సీజ్ చేయబడతాయి. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణ రహితంగా ప్రవర్తించినా, ఆడపిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించినా అటువంటి కంప్లైంట్స్ స్కూల్ యాజాన్యం నుండి వచ్చిన యెడల టీ.సీలు ఇచ్చి ఇంటికి పంపివేయబడతారు. మరే ఇతర స్కూల్లో జాయిన్ చేసుకొని విధంగా చర్యలు తీసుకోబడతాయి. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతటివారైనా అందరికీ ఒకే విధంగా చర్యలు తీసుకోబడతాయి. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళు తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి అలవాట్లు చేసుకుంటున్నారు, దుర్వ్యసనాలకు పాల్పడుతున్నారా అనే విషయాలపై పూర్తి స్పృహ కలిగి ఉండాలి, ఎప్పటికప్పుడు వారి కదలికలపై దృష్టి సారిస్తూ ఉండాలి. పిల్లలకు ఫోన్ లు ఇవ్వడం, పర్సనల్ కంప్యూటర్లు ఇవ్వడం చేయరాదు. ఇవ్వాల్సిన పరిస్థితులు వస్తే వాటి వినియోగం పై పూర్తి నిఘా ఉంచాలి. పిల్లలు ధరించే దుస్తులు హెయిర్ కటింగ్ పై శ్రద్ధవహించాలి. పాశ్చాత్య సంస్కృతులకు దూరంగా ఉంచాలి. పిల్లలు చేస్తున్న స్నేహాలపై మరియు స్నేహితుల అలవాట్లపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. శారీరకశ్రమ అందించే క్రీడలకు ప్రోత్సహించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. మీ పిల్లలు చెడు వ్యసనాలకు తాగుడు, మత్తు మందులు ఇతరత్రా... అలవాటు పడకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదే... జాగ్రత్తలు వహించండి... మీ పిల్లలను ఒక కంట కనిపెట్టండి. పిల్లలను ప్రేమగా చూసుకోవడం మంచిదే కానీ అతి ప్రేమతో వారిని మొండి వారిగా తయారు చేయడం వల్ల సమస్యలు ఎదురవుతాయి. మొక్కై వంగనిది మానై వంగదని తల్లిదండ్రులు గమనించాలి...రాజశేఖర్ రెడ్డి

## ఎన్టిపిసి, జ్యోతి నగర్ లో, తార ఆర్ట్స్ అకాడమీ,ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో, నల్ల వజ్రం పురస్కార కార్యక్రమం...






రామగుండం **ఆగస్టు 11 జనం రిపోర్టర్ :** గోదావరిఖని పట్టణం ఎన్టిపిసి, జ్యోతి నగర్ లో, తార ఆర్ట్స్ అకాడమీ,ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో, నల్ల వజ్రం పురస్కార కార్యక్రమం ఆదివారం జరిగింది. సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తూ, సామాజిక కార్యక్రమాలు చురుకుగా చేపడుతున్నందుకు, తార ఆర్ట్స్ అకాడమీ జాతీయస్థాయిలో నాకు బొంకూరి మధు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా కమిషనర్, జొన్నల రవీందర్ కి నల్ల వజ్రం పురస్కారం అందజేశారు, జొన్నల రవీందర్ గకి, పురస్కారం అందజేసిన రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, ఏసిపి ప్రతాప్ కి, తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు సంకే రాజేష్ కి సినీ ,టీవీ నటులు, స్వామి కి, కోశాధికారి మేకల శ్రీధర్ కి, నల్ల వజ్రం సెలక్షన్ కమిటీ కన్వీనర్ కవ్వంపల్లి స్వామి కి, సభ్యులు మేజిక్ రాజా కి, దామెర శంకరన్న కి, చల్ల ప్రవీణ్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన



దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ సహా ఉత్తర భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పశ్చిమ హిమాలయ ప్రాంతాలు, ఉత్తర భారతదేశంలోని మైదాన ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే.. తెలంగాణలో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఇప్పుడేం మాట్లాడను.. ఆరోజే మాట్లాడతా.. ఛార్మీ కౌర్ గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షం కురిసే సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిదని తెలిపింది. హైదరాబాద్లో రేపు ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంటుందని, సాయంత్రం తర్వాత జల్లులు కురిసే అవకాశముందని తెలిపింది. మధ్యాహ్నం కాస్త ఎండ వచ్చినప్పటికీ సాయంత్రానికి వాతావరణం చల్లబడి జల్లులు కురిసే అవకాశముందని వెల్లడించింది.

# గత ఐదేళ్లూ మీరు బయటకు రాలేదు



సీఐటీయూ నాయకులు, సీఎం చంద్రబాబు మధ్య ఆసక్తికర సంభాషణఉద్యమాలు చేసిన తమనూ జగన్ అరెస్టు చేయించారన్న కార్మిక నేతలు ఖర్చు తగ్గించి...ఉత్పత్తి పెంచాలని 'విశాఖ ఉక్కు' నేతలకు సూచన తెదేపా కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన విశాఖ ఉక్కు కర్మాగారం యూనియన్ నాయకులు ఈనాడు డిజిటల్, అమరావతి: "గత ఐదేళ్లూ మీరు బయటకు రాలేదు. ఈ రెండు నెలల నుంచే అందరూ ధైర్యంగా తమ సమస్యల్ని తెలియజేస్తున్నారు" అని సీఐటీయూ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలపై స్పందించిన కార్మిక నేతలు...గతంలో తామూ అనేక ఉద్యమాలు చేశామని, తమపైనా జగన్‌రెడ్డి కేసులు పెట్టారని, జైల్లో ఉంచారని వివరించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు వచ్చిన సీఐటీయూ ప్రతినిధులు ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ, అంగన్‌వాడీ, మున్సిపల్ అవుట్‌సోర్సింగ్, ఆశా తదితర రంగాల కార్మికులు, ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని చంద్రబాబును కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎంకు, వారికి మధ్య ఆసక్తికర సంభాషణ సాగింది. వైకాపా అరాచకాల్ని ప్రశ్నించిన తనను జగన్‌మోహన్‌రెడ్డి 52 రోజులు రాజమహేంద్రవరం కేంద్ర కార్యాలయంలో ఉంచారని చంద్రబాబు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు సమకూర్చి, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(సెయిల్)లో విలీనం చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు చంద్రబాబును కోరారు. ఖర్చును తగ్గించి..ఉత్పత్తి పెంచేలా ఉద్యోగులు కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి చంద్రబాబు సూచించారు. "గతంలో విశాఖ ఉక్కు కార్మాగారాన్ని నేనే కాపాడాను. భవిష్యత్తులోనూ కాపాడతాను. త్వరలోనే ఉక్కు కర్మాగారం ఉద్యోగులతో మాట్లాడతాను. రాష్ట్రాన్ని జగన్ అప్పులపాలు చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర సహకారం అవసరమవుతుంది. తగిన సమయం చూసి కేంద్రంతో ఈ అంశంపై చర్చిస్తాను" అని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. మొత్తం విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడే దిశగా తాను ఆలోచిస్తున్నట్టు పక్కనే ఉన్న తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో ఆయన అన్నారు.

# 31 రోజులు.. 2.17 లక్షల కొత్త కనెక్షన్లు

బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవలకు పెరుగుతున్న ఆదరణఆగస్టు 15 నుంచి ప్రధాన నగరాల్లో 4జీ సేవలు సెప్టెంబరు నెలాఖరుకు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) మొబైల్ కనెక్షన్లు భారీగా పెరుగుతున్నాయి. ఒక్క జులై నెలలోనే రికార్డు స్థాయిలో 2.17 లక్షల కొత్త కనెక్షన్లు ఇచ్చారు. దీంతో ఆ సంస్థకు చెందిన మొత్తం కనెక్షన్ల సంఖ్య 40 లక్షలకు చేరింది. ఇటీవల పలు ప్రైవేట్ టెలికాం సంస్థలు మొబైల్ ఛార్జీలను (టారీఫ్) పెంచాయి. మరోవైపు బీఎస్ఎన్ఎల్‌లో 4జీ టెక్నాలజీ సేవలు అందుబాటులోకి రానుండటంతో ఎక్కువమంది ఆ సంస్థ నుంచి కొత్త మొబైల్ కనెక్షన్లు (సిమ్ కార్డులు) తీసుకుంటున్నారు. 4జీ టెక్నాలజీ సేవలు ఆగస్టు 15 నాటికి ప్రధాన నగరాల్లో, సెప్టెంబరు నెలాఖరుకు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చేలా యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. యాంటినాలు, బేస్ ట్రాన్సివర్ స్టేషన్లు (బీటీఎస్), కోర్ నెట్‌వర్క్ పనులు ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్నాయి. గిరిజన ప్రాంతాలకూ సేవలు విస్తరించేలా బీఎస్ఎన్ఎల్ పలు చర్యలు తీసుకుంటోంది. మారుమూల గ్రామాల్లో, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కొత్తగా 1,200 టవర్లు ఏర్పాటు చేస్తున్నారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, కర్నూలు తదితర జిల్లాల్లోని గ్రామాల్లో సైతం నెలాఖరులోగా బీఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు.

2జీ నుంచి 4జీకి మార్పు

4జీ టెక్నాలజీ సేవలు అందుబాటులోకి రాబోతున్న నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్ ఖాతాదారులు 2జీ నుంచి 4జీలోకి మారేలా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. వినియోగదారులు సిమ్ కార్డుని అప్‌గ్రేడ్ చేసుకోవడం ద్వారా 4జీ సేవలు పొందగలరని అధికారులు పేర్కొంటున్నారు.

రూ. 249 ప్లానుకే అధిక ప్రాధాన్యం

బీఎస్ఎన్ఎల్ కనెక్షన్లు తీసుకుంటున్న వారిలో 90% మంది రూ. 249 రీఛార్జి చేసుకునే ప్లాన్‌కే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. 45 రోజుల కాలపరిమితి కలిగిన ఈ ప్లానులో రోజూ 2 జీబీ డాటాతోపాటు అన్‌లిమిటెడ్ ఇన్‌కమింగ్, అవుట్‌గోయింగ్ కాల్స్, రోజూ 100 ఎస్ఎంఎస్‌ల సదుపాయం ఉంది.

# విడిపోయారు.. విజయంతో కలిశారు!

పారిస్: వాళ్లిద్దరూ మూడేళ్లపాటు కలిసి తిరిగారు.. అందమైన ప్రేమపక్షులని అనిపించుకున్నారు.. ఏమైందో ఏమో కానీ.. సరిగ్గా పారిస్ ఒలింపిక్స్ ఆరంభానికి వారం రోజుల ముందు విడిపోతున్నట్టు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. కానీ, దేశం కోసం విశ్వక్రీడల్లో కలిసి ఆడారు.. ఏకంగా చాంపియన్లుగా నిలిచారు. వాళ్లే చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెన్నిస్ స్టార్లు కేటరీనా సినియకోవా, టొమాస్ మచాక్. వీళ్లిద్దరూ పారిసలో టెన్నిస్ మిక్సడ్ డబుల్స్‌లో కలిసి బరిలోకి దిగారు. ఫైనల్లో ఈ జోడీ 6-2, 5-7, 10-8తో చైనా జంట వాంగ్ గ్జిన్యూ-జాంగ్ జిజెన్‌ను ఓడించి స్వర్ణ పతకం సాధించారు. గెలిచిన ఆనందంలో ఇద్దరూ కోర్టులోనే హగ్ చేసుకున్నారు.. ముద్దులు కూడా పెట్టుకున్నారు. దీంతో.. 'మీరిద్దరూ ఇంకా ప్రేమికులేనా!' అని విజయానంతరం పాత్రికేయులు అడిగారు. ఇందుకు.. 'అది మా వ్యక్తిగతం. మీకు చెప్పాల్సిన పని లేదు' అని సినియకోవా పేర్కొనగా.. మచాక్ మాత్రం 'అది టాప్ సీక్రెట్' అని నవ్వుతూ బదులివ్వడం విశేషం. దీంతో విడిపోయిన ప్రేమపక్షులు విజయంతో మళ్లీ కలిశారన్న కామెంట్లు వినిపిస్తున్నాయి.

# కోల్‌కతాలో కుంభవృష్టి



ఎయిర్‌పోర్ట్ సహా అనేక ప్రాంతాలు జలమయం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా, దాని పరిసర జిల్లాల్లో శుక్రవారం, శనివారం ఎడతెరిపిలేని వర్షాలు కురిశాయి. దీంతో విమానాశ్రయం సహా అనేక ప్రాంతాలు జలమయ మయ్యాయి. అల్ప పీడనం వాయుగుండంగా మారిందని వాతావరణ శాఖ తెలిపింది.

## హిమాచల్‌లో ఇప్పటివరకు 77 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు తెరిపి ఇవ్వడం లేదు. ఈ నెల 7 వరకు ఈ పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఆగస్ట్ 1 వరకు వరదల వల్ల రాష్ట్రంలో 77 మంది చనిపోయారని, రూ.655 కోట్ల ఆస్తి నష్టం సంభవించిందని అధికారులు తెలిపారు. కొండ చరియలు విరిగిపడటంతో కులు-మనాలీ హైవే తీవ్రంగా దెబ్బతింది. వర్షాల వల్ల రాష్ట్రంలో 190 రోడ్లను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. 82 మార్గాల్లో బస్సు సర్వీసులను నిలిపేసినట్లు ఆర్టీసీ ప్రకటించింది. గల్లంతైన 50 మంది కోసం సహాయక బృందాలు గాలిస్తున్నాయి. సమేజ్ అనే గ్రామంలో కేవలం ఒకటి మినహా మిగిలిన ఇండ్లన్నీ కొట్టుకుపోయాయి. బుధవారం జరిగిన ఈ ఘటన గురించి గ్రామస్థురాలు అనిత దేవి మాట్లాడుతూ.. "మేము బయటకు చూసేసరికి గ్రామం మొత్తం తుడిచిపెట్టుకుపోయింది. మేమంతా భగవతి కాళీమాత గుడిలో రాత్రంతా తల దాచుకున్నాం" అని గద్గద స్వరంతో చెప్పారు.

# అమెరికా చదువులకు 2.22 కోట్ల సాయం

అమెరికాలో మాస్టర్స్ చేసేందుకు నలుగురు వ్యవసాయ వర్సిటీ విద్యార్థుల ఎంపిక

సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందన

హైదరాబాద్, : జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీకి చెందిన నలుగురు విద్యార్థులు అమెరికాలో మాస్టర్స్ చేసేందుకు అవసరమైన ఖర్చును ప్రభుత్వమే భరించనుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. వరంగల్ జిల్లా గోపనపల్లికి చెందిన ప్రవల్లిక, కరీంనగర్ జిల్లా మామిడిపల్లికి చెందిన పావని, హైదరాబాద్‌కు చెందిన ఐశ్వర్య, నిధాబేగం ఈ ఫెలోషిప్‌నకు ఎంపిక కాగా వారిని శనివారం సచివాలయానికి పిలిపించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వ్యవసాయ, ఉద్యాన వర్సిటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత విద్య చదివే స్థోమతలేని విద్యార్థులకు ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఒకో విద్యార్థికి రెండు సంవత్సరాలకు రూ. 55.50 లక్షల చొప్పున మొత్తం నలుగురు విద్యార్థులకు రెండు సంవత్సరాలకు రూ. 2.22 కోట్లు విడుదల చేశామన్నారు. ఈ సందర్భంగా మంత్రికి విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేషన్లను బలోపేతం చేయాలి

రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్లను బలోపేతం చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శనివారం సచివాలయంలో కార్పొరేషన్ల చైర్మన్లు, ఎండీలతో మంత్రి సమీక్ష నిర్వహించి మాట్లాడారు.

# కొత్త క్రిమినల్ చట్టాలపై వైఖరేంటి?

హైదరాబాద్, : తెలంగాణలో గాడితప్పిన శాంతిభద్రతలపై చర్చతో ఇటు శాసనసభ, అటు శాసన మండలి దద్దరిల్లిపోయాయి.

లైంగికదాడులు, మహిళల భద్రతపై ఎమ్మెల్యేల ఆందోళన



హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో గాడితప్పిన శాంతిభద్రతలపై చర్చతో ఇటు శాసనసభ, అటు శాసన మండలి దద్దరిల్లిపోయాయి. 9రోజులపాటు జరిగిన సమావేశాల్లో రెండు రోజుల పాటు ఈ అంశంపై ఉభయసభల్లో హాట్‌హాట్ చర్చ జరిగింది. పదేండ్లలో ఒక్కటంటే ఒక్క అవాంఛనీయ ఘటన జరగలేదని, కేవలం ఆరు నెలల్లోనే శాంతి భద్రతలు అదుపుతప్పి నేరాలు పెరిగిపోయాయని విపక్షాలు మండిపడ్డాయి. శాంతిభద్రతలపై చర్చకు పట్టుబట్టడంతో తగిన చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ పెద్దలు చెప్పారు తప్ప ఆరునెలల్లో జరిగిన హత్యలెన్ని? లైంగికదాడులెన్ని? దోపిడీల, దొంగతనాలెన్ని? వైట్ కాలర్ మోసాలు ఎన్ని? ఎస్సీ, ఎస్టీలపై జరిగిన నేరాలెన్ని? అరికట్టేందుకు ఏం చర్యలు తీసుకున్నారనే విషయాలను సవివరంగా సభ్యులకు తెలియజెప్పలేదు. ఆర్నెళ్ల నుంచి రోజూ రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నాయని, ఒక్కోరోజు నాలుగైదు లైంగికదాడి కేసులు నమోదయ్యాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయా? అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి వంటి వారు అధికార పక్షాన్ని నిలదీశారు. రాత్రి పదిగంటలైతే హైదరాబాద్‌లో పోలీసు రాజ్యం నడుస్తున్నదని, రోడ్డున వెళ్లేవారిని సైతం ఇష్టారీతిన కొడుతున్నారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభలో డిమాండ్ చేశారు. ఇంతకు మునుపే ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. కొత్త క్రిమినల్ చట్టాల్లోని పలునిబంధలు, సెక్షన్లు ప్రజల హకులు, స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాల గడ్డ అయిన తెలంగాణలో ధర్నాలు చేసుకునేందుకు కూడా ఎన్నో అడ్డంకులు ఉన్నాయని తెలిపారు. కొత్త చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం నేరమని, ఇది అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజల హకుల కోసం పోరాటం చేసే పౌరులకు ప్రమాదకారిగా మారుతుందని చెప్పారు. గతంలో ఉన్న 15 రోజుల పోలీసు కస్టడీ ఇప్పుడు 90 రోజులకు పెంచారని, ఆగడువులో ఎన్ని సార్లయినా కస్టడీలోకి తీసుకునే అవకాశం కల్పిస్తున్నదని, తద్వారా నిందితుడికి న్యాయస్థానం బెయి ల్ మంజూరు చేసినా పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశముంటుందని తెలిపారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కొత్త క్రిమినల్ చట్టాలపై సమీక్ష చేసి సవరణలు ప్రతిపాదించాయని, తెలంగాణ ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టాలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీధర్ చెప్పారు.

# భూమి మీదకు తెస్తే మానవాళికి పెద్ద సంపద

రూ. కోట్ల విలువైన బంగారం, ప్లాటినం నిక్షేపాలు

గ్రహ శకలంలో కనుగొన్న నాసా శాస్త్రవేత్తలు

అంత సులభం కాదంటున్న శాస్త్రవేత్తలు



న్యూఢిల్లీ: నాసా ఇప్పుడు అంతరిక్షంలో ఒక అద్భుత నిధిని కనుగొంది. వందల కోట్ల రూపాయల విలువైన బంగారం, ప్లాటినం, ఇతర విలువైన లోహాలను అన్వేషించింది. 1852లో అన్నీబలే డి గాస్పరిస్ కనుగొన్న గ్రహశకలం16 సైకిపై 140 మైళ్ల వ్యాస పరిధిలో బంగారం, నికెల్, ప్లాటినం లోహాలు ఉన్నట్టు కనుగొన్నారు. అంగారక, గురు గ్రహాల మధ్య ఉన్న ఈ గ్రహ శకలంలో 100000 డాలర్ల క్వాడ్రిలియన్ విలువైన లోహాలు ఉన్నట్టు నాసా తెలిపింది. ఈ విషయం శాస్త్రవేత్తలు, అంతరిక్ష ఔత్సాహికులను ఆశ్చర్యపరిచింది. అయితే వీటిని వెలికితీయడానికి పలు ఆర్థిక, సాంకేతిక సవాళ్లు ఎదురవుతాయని పేర్కొంటున్నది. 2029 నాటికి ఆస్టరాయిడ్‌లను చేరుకునే లక్ష్యంతో నాసా సైకి మిషన్‌ను 2023 అక్టోబర్ 13న ప్రారంభించింది. తన పరిశోధనలో భాగంగా గ్రహశకలం 16 సైకిపై అపారంగా బంగారం, ప్లాటినం, నికెల్ వంటి ఖరీదైన లోహాలు ఉన్నట్టు నాసా నిర్ధారించింది. అవి తవ్వి భూమి మీదకు తేగలిగితే ప్రపంచ దేశాల స్థితిగతులే మారిపోతాయని పేర్కొంటున్నది.

### ఖనిజాల తవ్వకం అంత సులభమా?

ప్రస్తుత అంతరిక్ష మైనింగ్ సాంకేతికత ఇంకా శైశవ దశలోనే ఉంది. తక్కువ గురుత్వాకర్షణ, అధిక రేడియేషన్ ఉండే ఈ లఘుగ్రహంలో కార్యకలాపాలు నిర్వహించగల పరికరాలు అవసరమవుతాయి. అంతేకాకుండా భూమికి, గ్రహశకలం మధ్య కమ్యూనికేషన్‌లో ఏర్పడే ఆలస్యం వల్ల అవి స్వతంత్రంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సెంట్రల్ ఫ్లోరిడా యూనివర్సిటీ గ్రహ భౌతిక శాస్త్రవేత్త ఫిలిప్ మెట్జ్‌గర్ తెలిపారు. గ్రహాలపై ఖనిజాల తవ్వకం అతి ఖరీదైన వ్యవహారం. వాటిపై తవ్వకాలు జరపడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చుకోవడానికి చాలా వ్యయం అవుతుంది. అయితే వీటిపై తవ్వకాలకు నిధులు సమకూర్చడానికి ప్రైవేట్ కంపెనీలు ముందుకొస్తున్నా, ముఖ్యమైన వనరులు ఇంకా అవసరమవుతాయి.

### ఆ వనరులు భూమి మీదకు తెస్తే అస్థిరతేనా?

అక్కడి నుంచి తెచ్చే ఈ లోహాలు ప్రపంచ మార్కెట్‌లోకి భారీ మొత్తంలో ప్రవేశపెడితే బులియన్, మెటల్ మార్కెట్‌లు ఒక్కసారిగా క్రాష్ అవుతాయి. వాటి విలువ నాటకీయంగా తగ్గిపోతుంది. రూ.60 వేలు ఉన్న బంగారం ధర 600కు పడిపోవచ్చు. దీనంతటికీ డిమాండ్-సప్లయి సూత్రం వర్తిస్తుంది. ఇప్పుడు బంగారం సప్లయి తక్కువగా ఉంది కాబట్టి డిమాండ్ పెరిగి దాని ధర ఎక్కువగా ఉంది. అదే డిమాండ్ లేకపోతే, మార్కెట్లో కావాల్సినంత దొరికితే అది కూడా ఏ స్టీల్ లోహం ధరకో సమానంగా పడిపోతుంది. దీని కారణంగా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల ఆర్థిక వ్యవస్థల్లో తీవ్ర కుదుపులు సంభవిస్తాయి. వాటి ప్రభావం పలు పరిశ్రమలు, రంగాలపై తీవ్రంగా పడుతుంది. పౌరుల వద్ద ఉన్న ఆస్తుల విలువ తగ్గిపోతుంది.

# జాబ్‌లెస్ క్యాలెండర్‌పై భగ్గుమన్న నిరుద్యోగులు

రెండు లక్షల ఉద్యోగాలతో మరో జాబ్ క్యాలెండర్ రావాలి

రాహుల్‌గాంధీ తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలి

నిరుద్యోగులను రాజకీయాలకు బలి చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదే

మండిపడిన బీఆర్ఎస్వీ నాయకులు, నిరుద్యోగులు

రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



హైదరాబాద్, , ఉస్మానియా యూనివర్సిటీ/కరీంనగర్ కమాన్‌చౌరస్తా/ యాదగిరిగుట్ట/సిద్దిపేట అర్బన్, ఆగస్టు 3: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ఓ బోగస్ అని బీఆర్ఎస్వీ నాయకులు, నిరుద్యోగులు మండిపడ్డారు. దానిని జాబ్‌లెస్ క్యాలెండర్‌గా అభివర్ణించారు. రెండు లక్షల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ మరోసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్‌పై శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు, బీఆర్ఎస్వీ నాయకులు నిరసనలు, ధర్నాలు, దిష్టిబొమ్మ దహనాలు నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన గ్రంథాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎస్సారార్ డిగ్రీ కళాశాల ఎదుట, యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, సిద్దిపేట కేంద్ర గ్రంథాలయంలో నిరసన వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో, నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. మిర్యాలగూడలో నిరసనకారులను పోలీసులు అడ్డుకొనేందుకు యత్నించగా ఉద్రిక్తత నెలకొన్నది. ఆయా ప్రాంతాల్లో నిరుద్యోగులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి అశోక్‌నగర్‌లో నిరుద్యోగులను రెచ్చగొట్టి, వాళ్లతో ఓట్లు వేయించుకున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలతో పాటు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన రాహుల్‌గాంధీ తక్షణమే తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో పరీక్ష నిర్వహించే తేదీలు, అర్హతలు తప్ప మరేమీ లేదన్నారు. ప్రభుత్వం క్యాలెండర్‌లో పొందుపరిచిన వివరాలతో నిరుద్యోగులకు ఏం లాభం చేకూరుతుందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులను తమ రాజకీయాలకు బలి చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఆరోపించారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా క్యాలెండర్ విడుదల చేసినట్టుందని అనుమానం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం యూపీఎస్సీ తరహాలో సరైన వివరాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, లేకుంటే విద్యార్థి విభాగం తరఫున సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ వద్ద బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్, కరీంనగర్‌లో బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి చుక శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ యువజన విభాగం ప్రతినిధులు పొన్నాల రాజు, నారదాసు వసంతరావు, బొంకూరి మోహన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాదగిరిగుట్టలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ కో-కన్వీనర్ ఒగ్గు మల్లేశ్, అడ్డగూడూరులో బీఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ కార్యదర్శి బాలెంల అరవింద్, పట్టణాధ్యక్షుడు గూడెపు నరేశ్, మిర్యాలగూడలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్, సిద్దిపేటలో బీఆర్ఎస్వీ నాయకులు మేరుగు మహేశ్, యాదగిరి, సాయిచరణ్‌గౌడ్, రమేశ్, లక్ష్మణ్, నాయకులు, నిరుద్యోగులు నిరసనలో పాల్గొన్నారు.

# రేవంత్‌కు బుద్ధి చెప్తం

అనుచిత వ్యాఖ్యలతో అవమానించిన సీఎంపై ప్రైవేటు టీచర్ల ఆగ్రహం

నల్లబ్యాడ్జీలతో రాష్ట్రవ్యాప్త నిరసన.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్, : 'ప్రైవేట్ స్కూళ్లలో ఇంటర్ పాసైనోళ్లు.. డిగ్రీ ఫెయిలైనోళ్లే పాఠాలు చెప్తున్నారన్న' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రైవేట్ టీచర్లు భగ్గుమన్నారు. సీఎం హెూ దాలో ఆయన ఇలా మాట్లాడటాన్ని టీచర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. తమను దారుణంగా కించపరచడాన్ని జీర్ణించుకోలేక పో యిన టీచర్లు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆం దోళన బాటపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రైవేట్ టీచర్లంతా ముక్తకఠంతో ఖండించడమే కాకుండా సీఎం తక్షణమే తమకు క్షమాపణ చెప్పాలని, వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తమ మనోభావాలు దెబ్బతీసిన రేవంత్‌రెడ్డికి తమ సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వద్ద చేయి చాచకుండా బతుకుతున్న తమపై ఎందుకింత అక్కసు అని మండిపడ్డారు. టీచర్ల మధ్య విభజన తెచ్చి సమాజానికి ఏం సంకేతాలివ్వదల్చుకున్నారని ప్రశ్నిస్తున్నారు. తాము ఎంఏ, ఎమ్మెస్సీ, బీఈడీ వంటి అర్హతలు కలిగి, ఒకటిరెండు మార్కులతో ఉద్యోగాలు కోల్పోయినవారమని, తమను ఇలా అవమానించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి గతంలో ప్రభుత్వ టీచర్లపైనా నోరు పారేసుకున్నారు. ప్రభుత్వ విద్యకు కేటాయించే బడ్జెట్‌లో మొత్తం టీచర్ల జీతాలకే సరిపోతున్నదని, ఒక్కో టీచర్ రూ. 60-80వేల జీతాలిస్తున్నామని, ఫలితంగా మౌలిక వసతులకు ఖర్చు చేయలేకపోతున్నామని వ్యాఖ్యానించారు.

57 శాతం ప్రైవేట్ టీచర్లే

విద్యాశాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 57 శాతం మంది ప్రైవేట్ టీచర్లే ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 40,958 స్కూళ్లున్నాయి. వీటిల్లో 2,93,923 మంది పనిచేస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లు 10,814 ఉండగా, వీటిలో 1,66,564 మంది పనిచేస్తున్నారు. ప్రభుత్వ యాజమాన్యంలో 26,826 బడులుంటే వీటిలో 1,13,403 మంది టీచర్లు మాత్రమే పనిచేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లు 65 శాతముంటే వీటిలో పనిచేస్తున్న టీచర్ల శాతం 33.58 మాత్రమే. 26.4 శాతమున్న ప్రైవేట్ బడుల్లో మాత్రం 56.67 శాతం టీచర్లు పనిచేస్తున్నారు.

మెగా డీఎస్సీ ఏది?

విద్యాశాఖ తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 1,25,058 టీచర్ పోస్టులున్నాయి. వీటిలో ప్రస్తుతం 1,03,759 మంది టీచర్లు మాత్రమే పనిచేస్తున్నారు. అంటే 21,299 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాజా టీచర్ల బదిలీలు, పదోన్నతులతో మరో 6 వేలకుపైగా సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు ఖాళీ అయ్యాయి. ఈ మార్చి నుంచి రాష్ట్రంలో టీచర్ల పదవీ విరమణలు మొదలయ్యాయి. ఈ ఐదు నెలల కాలంలో మరో 4 వేలపైగా టీచర్లు రిటైర్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి విస్మరించింది. ప్రభుత్వం మెగా డీఎస్సీ వేయకపోవడంతో అర్హత ఉండీ ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేకపోతున్నామని, ఈ క్రమంలో బతుకుదెరువు కోసం ప్రైవేటు టీచర్లుగా పనిచేస్తున్న తమపై సీఎం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని టీచర్లు మండిపడుతున్నారు.

రేషనలైజేషన్ చేయట్లేదా?

రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో చేరుతున్న పిల్లల సంఖ్య ఏటా తగ్గుతున్నది. ఒక్క 2021-22 మినహా ప్రతి ఏటా ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతూనే ఉంది. 2021లోనే నాలుగు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారు. అప్పట్లో మొత్తం విద్యార్థుల సంఖ్య 26 లక్షలుండగా, ఇప్పుడది 18లక్షలకు చేరినట్టు విద్యాశాఖ వర్గాలు చెప్తున్నాయి. పిల్లలు లేరన్న సాకుతో కేంద్రం రేషనలైజేషన్ చేయమని పదేపదే చెబుతున్నది. ఒకే ప్రాంగణం, ఒక గ్రామంలోని బడులను విలీనం చేయాలని తరుచూ ఆదేశాలిస్తున్నది. ఇటీవల టీచర్ల బదిలీలు, పదోన్నతుల్లోనూ ప్రభుత్వం అంతర్గతంగా రేషనలైజేషన్ నిబంధనలను అమలుచేసింది.

సీఎం క్షమాపణ చెప్పాలి

ఉపాధ్యాయులెవరైనా ఉపాధ్యాయులే. ప్రైవేట్, ప్రభుత్వం అంటూ వ్యత్యాసం తగదు. 33 లక్షల మంది విద్యార్థులకు చదువులు చెప్తున్న ఉపాధ్యాయుల పట్ల ఒక సీఎం అంత దారుణమైన వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నాం. ప్రభుత్వ టీచర్లు అంత నిష్ణాతులే అయితే పదోన్నతులకు 'టెట్' నుంచి ఎందుకు మినహాయింపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రైవేట్ టీచర్లకు సీఎం వెంటనే క్షమాపణ చెప్పి, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి. లేదంటే కార్యాచరణను ప్రకటిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం.

అయినేని సంతోష్‌కుమార్, తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు

లక్షలాది మందిని సీఎం కించపరిచారు.

రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రైవేట్ ఉపాధ్యాయులను సీఎం కించపరిచారు. మా మనోభావాలను తీవ్రంగా గాయపరిచారు. సీఎం సభకు హాజరైన టీచర్ల పిల్లలు కూడా ప్రైవేట్ స్కూళ్లల్లో చదవడం లేదా? రూ.80వేల జీతం తీసుకునే టీచర్ పిల్లలకు రూ.8 వేల వేతనం తీసుకుంటున్న టీచర్ చదువు చెప్పడంలేదా. చాలీచాలనీ జీతాలతో, సెలవుల్లేకుండా, ప్రభుత్వంపై భారం పడకుండా మంచి ర్యాంకులు, మార్కులు సాధిస్తున్నాం. మా శ్రమను గుర్తించకుండా కించపరచడం బాధాకరం. ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతాం. 10న ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

షబ్బీర్ అలీ, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు

ప్రభుత్వ టీచర్లే.. 'ప్రైవేట్'లో చదివిస్తున్నారు

ప్రైవేట్ పాఠశాలల్లో ఇంటర్ పాస్, డిగ్రీ ఫెయిల్ అయిన అన్‌ట్రెయిన్డ్ టీచర్లతో బోధన సాగుతుందనడం సీఎం హోదాలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన మాటలు కావు. గత విద్యాసంవత్సరం వరకు రాష్ట్రంలో లక్షల మంది ఉపాధ్యాయులు టీపీటీ,

# రైలులో అగ్నిప్రమాదమంటూ పుకార్లు...



రైలులో అగ్నిప్రమాదమంటూ పుకార్లు వచ్చాయి. దీంతో రైలు రన్నింగ్‌లో ఉండగానే అనేక మందిం ప్రయాణికులు కిందకు దూకేశారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బిల్‌పూర్ సమీపంలో చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం చోటుచేసుకుందన్న పుకార్లతో భయాందోళనలకు గురైన కొంతమంది ప్రయాణికులు కదులుతున్న రైల్లోంచి కిందికి దూకేశారు. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. రైల్వే పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు.. హౌరా - అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్ రైలు బరేలీలోని బిల్‌పుర్ స్టేషన్‌కు చేరుకున్న సమయంలో.. ఓ జనరల్ బోగీలో మంటలు చెలరేగినట్లు వదంతులు వ్యాప్తించాయి. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు ఎమర్జెన్సీ చైను లాగారు. అంతలోనే అగ్నిప్రమాదం భయంతో పలువురు ప్రయాణికులు కదులుతున్న రైలులోనుంచి కిందికి దూకేశారు. ఈ ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. రైలులో కొంతమంది ఆకతాయిలు అగ్నిమాపక పరికరాన్ని వినియోగించారని.. దీంతో మంటలు చెలరేగినట్లు భావించిన ప్రయాణికులు కిందికి దూకేశారని తొలుత అధికారులు పేర్కొన్నారు. 12 మందికి గాయాలైనట్లు తెలిపారు. ఈ ఘటనపై ఆర్పీఎఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

# దివ్యాంగులకు స్వతంత్రశాఖపై కదలికేదీ?



హైదరాబాద్, ఆగస్టు 10 : దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమశాఖను స్వతంత్రశాఖగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి ఏడాదిన్నర గడుస్తున్నా ఇప్పటికీ ఆచరణలో కలగానే మిగిలింది. సిబ్బంది కొరతను సాకుగా చూపు తూ ఇప్పటికీ మహిళా సంక్షేమశాఖలోనే వికలాంగులశాఖను కొనసాగిస్తుండటంపై దివ్యా ంగుల నుంచి అసహనం వ్యక్తమవుతున్నది. సాంఘిక సంక్షేమశాఖలో భాగంగా ఉన్న వికలాంగుల సంక్షేమశాఖను 1983లో ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేశారు. కొందరు ఉన్నతాధికారుల అత్యుత్సాహం వల్ల ఈ శాఖను మహిళా శిశు సంక్షేమశాఖలో విలీనం చేశారు. మహిళాశిశు సంక్షేమశాఖ అధికారులు తమశాఖ పథకాల అమలుపైనే శ్రద్ధ చూపుతున్నారు తప్ప, దివ్యాంగులను పట్టించుకోలేదనే వి మర్శలు ఉన్నాయి. దీంతో దివ్యాంగుల శాఖను స్వతంత్రశాఖగా ఏర్పాటు చేయాలని నాటి సీఎం కేసీఆర్ నిర్ణయించారు. 2022 డిసెంబర్2న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వికలాంగుల శాఖ పేరు ను దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జండర్ల సాధికారత సంస్థగా నామకరణం చేసింది. అయినా ఇప్పటికీ ఆ ఉత్తర్వులు అమలు కాలేదు. 10.46 లక్షల మంది దివ్యాంగులకు ప్ర త్యేకశాఖ లేకపోవడంతో పలు పథకాలు, కా ర్యక్రమాల అమలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యా యం, సాధికారతశాఖ కిందనే ప్రత్యేక శాఖగా వికలాంగుల వ్యవహారాల శాఖను ఏర్పాటు చేసింది. మహారాష్ట్రతోపాటు పలు రాష్ట్రాలు కూడా ప్రత్యేక శాఖలను ఏర్పాటు చేశాయి. అదే బాటలో తెలంగాణ కూడా ప్రత్యేకశాఖగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ ఇచ్చింది. కానీ ఆచరణలో పరిస్థితి మారలేదు. దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జండర్ల సంక్షేమశాఖకు సమర్థవంతమైన సేవలందించడానికి జిల్లా స్థాయిలోనూ ప్రత్యేకంగా జిల్లా అధికారిని నియమించాల్సి ఉంది. క్యాడర్ స్ట్రెంత్‌ను పునఃపంపిణీ చేయడానికి ఉత్తర్వులను జారీ చేయాల్సి ఉన్నా ఇప్పటికీ చేయలేదు. వాస్తవంగా జిల్లాకు ఒక అడిషనల్ డైరెక్టర్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినెంట్ మొత్తంగా ఐదుగురు సిబ్బంది, 33జిల్లాలకు కలిపి 165మంది కావాల్సి ఉంది. ఈ మేరకు పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉంది. కానీ సిబ్బంది లేరనే సాకుతో దివ్యాంగులశాఖను యథావిధిగా మహిళాశిశు సంక్షేమశాఖ పరిధిలోనే కొనసాగిస్తున్నారు.

# డీపీ మార్చిన పురందేశ్వరి..!!

ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దృష్టిలో పెట్టుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షురాలు, రాజమండ్రి లోక్‌సభ సభ్యురాలు రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని ప్రకటించిందని, ఆ రోజున ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతకాన్ని ఎగురవేయాలని సూచించారు. రాష్ట్రంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ కూడా తమ ఇంటిపై జాతీయ పతకాన్ని ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడే స్వాతంత్ర్య సమరయోధులకు అసలైన నివాళి అర్పించినట్టవుతుందని చెప్పారు ఈ మేరకు ఓ వీడియోను పురంధేశ్వరి విడుదల చేశారు. స్వాతంత్ర్యం కోసం తమ ముందు తరాల వారు ఎన్నో త్యాగాలు చేశారని పురందేశ్వరి గుర్తు చేశారు. మన భావి తరాల వారికి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని, నాటి సమరయోధులు చేసిన ప్రాణ త్యాగాలను గుర్తు చేయాలని కోరారు. ఇందులో పెద్ద ఎత్తున పిల్లలను భాగస్వామ్యులను చేయాలని సూచించారు. మూడు సంవత్సరాల కిందట హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం దీన్ని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ వస్తోంది. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకాన్ని ఎగురవేయడాన్ని ఆనవాయితీగా మారింది. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఫేస్ బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై అకౌంట్స్ ఉన్న ప్రతి ఒక్కరూ తమ డీపీని త్రివర్ణపతక రూపంలోకి మార్చుకోవడం కూడా ఆరంభమైంది అప్పటి నుంచే. ఇందులో భాగంగా పురంధేశ్వరి తన అధికారిక ఎక్స్ అకౌంట్ డీపీలో జాతీయజెండాను చేర్చారు.

# ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల నుంచి విరాళాలు



అయోధ్య రామ మందిరానికి వేల కోట్లలో విరాళాలు వస్తున్నాయి. 500 ఏళ్ల తర్వాత అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మితమైన సంగతి తెలిసిందే. ఒక్క మనదేశం నుంచే కాకుండా, వస్తున్నాయి. గత 10 నెల్లలో రూ. 11 కోట్ల విదేశీ విరాళాలతో పాటు గత మూడేళ్లలో అయోధ్య రామమందిరానికి బంగారం, వెండితో సహా రూ. 2000 కోట్లకు పైగా విరాళాలు అందాయి. మొత్తంగా చూస్తే ఇప్పటి వరకు రూ.5500 కోట్ల భారీ విరాళాలు వచ్చినట్లు తెలుస్తోంది.

## 100 రకాల పిండి వంటలతో అల్లుడికి ఘనస్వాగతం పలికిన అత్తమామలు..

ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో చారిత్రాత్మక రామమందిరానికి 2020లో ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. 2021 ఆలయ నిర్మాణం కోసం నిధుల ప్రచారంలో రూ. 3500 కోట్లు వచ్చాయి. అయోధ్య రామమందిర్ ట్రస్ట్ దేశం, అంతర్జాతీయంగా ప్రతి భాగం నుండి విరాళాలు అందించిన వారికి 10,000 పైగా రసీదులను ముద్రించింది. ఈ ఏడాది జనవరిలో అట్టహాసంగా ఆలయం ప్రారంభమైంది. జనవరి 22న ప్రధాని నరేంద్రమోడీ ఆలయాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి 24 నాటికి కొత్తగా నిర్మించిన ఆలయానికి 25 కేజీల బంగారం, వెండి ఆభరణాలతో సహా దాదాపు రూ. 25 కోట్ల విరాళాలు వచ్చాయి. శంకస్థాపన కార్యక్రమం తర్వాత నుంచి భక్తులు రామ్ లల్లాకు విరాళాలు ఇస్తున్నారు. అయితే, ఆలయం ప్రారంభం తర్వాత నుంచి విరాళాల్లో వేగం పెరిగింది. ఆలయానికి రోజూ లక్షల్లో విరాళాలు వస్తున్నాయి. అయోధ్య రామమందిర ట్రస్ట్ ఏర్పాటు చేసిన ఆన్లైన్ చెల్లింపు వ్యవస్థ ద్వారా కూడా భక్తులు విరాళాలను అందిస్తున్నారు. అలాగే బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులను భౌతిక రూపాల్లో విరాళాలుగా ఇస్తున్నారు. డిపాజిట్లతో పాటు చెక్కు, డ్రాఫ్టులు మరియు నగదు విరాళాలతో సహా అన్ని రూపాల్లో ట్రస్ట్ విరాళాలను స్వీకరిస్తుందని రామమందిర్ ట్రస్ట్ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ ప్రకాష్ గుప్తా తెలిపారు.

# రీరిలీజ్ కాబోతున్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మూవీ

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం అయిన పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సెప్టెంబర్ 2వ తేదీన తన 56వ పుట్టిన రోజు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగ సెప్టెంబర్ 2న గబ్బర్ సింగ్ మూవీ థియేటర్లలో రీరిలీజ్ కానుంది. పపర్ స్టార్ పవన్ కల్యాణ్ సినీ కెరీర్లో గబ్బర్ సింగ్ చిత్రానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. వరుసగా కొన్నేళ్లపాటు ప్లాఫ్?లు ఎదురైన సమయంలో ఆ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్?బస్టర్ హిట్ గ నిలవడమే కాకుండా ప్రొడ్యూసర్స్ మరియు బయర్స్ కి భారీ లాభాలు తెచ్చిపెట్టింది. 2012 మే 11వ తేదీన థియేటర్లలో రిలీజ్ అయిన ఈ మూవీలో గబ్బర్ సింగ్ అనే పవర్ ఫుల్ పోలీస్ క్యారెక్టర్ చేశారు పవన్ కళ్యాణ్. ఈ చిత్రంలో పవర్ స్టార్ స్వాగ్, యాక్షన్, మేనరిజమ్?లతో పాటు కామెడీ టైమింగ్ కూడా ప్రేక్షకులను అలరించాయి. ఈ మూవీలో పవన్ చెప్పిన కొన్ని డైలాగ్స్ ఐకానిక్?గా నిలిచిపోయాయి. తన ఎనర్జీతో పవన్ అదరగొట్టేశారు. పవన్ కళ్యణ్ సరసన శృతి హాసన్ హీరోయిన్ గ నటించిన ఈ చిత్రానికి డైరెక్టర్ హరీశ్ శంకర్ ఈ మూవీని తెరకెక్కించారు. హిందీ మూవీ దబాంగ్?కు రీమేక్?గా కొన్ని మార్పులు చేసి ఈ చిత్రాన్ని రూపొందించారు.

**శోభిత చెల్లి సమంత.. నాగచైతన్యతో ఫోటోలు పోస్ట్**




అప్పట్లోనే ఈ చిత్రానికి సుమారు రూ.150కోట్ల కలెక్షన్లు వచ్చాయి. బంపర్ హిట్?గా ఈ మూవీ నిలిచింది. పరమేశ్వర్ ఆర్ట్ ప్రొడక్షన్ పతాకంపై బండ్ల గణేశ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. గబ్బర్ సింగ్ మూవీకి దేవీ శ్రీప్రసాద్ పాటలు కూడా పెద్ద బలంగా నిలిచాయి. పవన్ అభిమానులకు గబ్బర్ సింగ్ చిత్రం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అలాంటి చిత్రం ఇప్పుడు మళ్లీ వెండితెరపైకి వస్తోంది. ఇప్పటికే ఎన్నో రీరిలీజ్ సినిమాలు ట్రెండ్ చూస్తున్న తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ లో గబ్బర్ సింగ్ ప్రత్యేకం అనే చెప్పుకోవాలి. ఎందుకు అంటే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కాకినాడ డిస్ట్రిక్ట్ అయిన పిఠాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. ఉపముఖ్యమంత్రి పదవి చేపట్టడటంతో పాటు గ్రామీణాభివృద్ధి సహా మరిన్ని కీలక శాఖల మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. దీంతో పవర్ స్టార్ చేయాల్సిన సినిమాలకు బ్రేక్ పడింది. మళ్లీ ఆయనను వెండితెరపై చూసేందుకు మరింత సమయం పడుతుందని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. అయితే, ఆలోగానే గబ్బర్ సింగ్ రీ-రిలీజ్ అవుతుండటంతో ఫుల్ ఖుషీలో ఉన్నారు. వెండితెరపై మళ్లీ ఈ సూపర్ హిట్ మూవీని చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు.

# రంగనాయక సాగర్‌కు గోదావరి జలాల పరవళ్లు..



సిద్దిపేట : సిద్దిపేట జిల్లాలోని రంగనాయక తొక్కుతున్నాయి. ఈ ప్రాజెక్టు గోదావరి జలాల ఎత్తిపోతలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులకు నీరందించాలనే నిత్య తపనకు ఈ ప్రాజెక్టు నిదర్శనమన్నారు. అన్నదాతల ఆనందమే, వారి ముఖాల్లో చిరునవ్వే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. ఈ జలదృశ్యాన్ని చూస్తుంటే మనసు పులకరించిపోతోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయక సాగర్ జలాశయాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు లింక్-2లో ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. దిగువన పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి జలాశయం నుంచి అండర్ టన్నెళ్ల ద్వారా నందిమేడారంలోని నంది పంప్‌హౌస్‌కు జలాలు చేరుతుండగా, శనివారం ఒక మోటర్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని నంది రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తున్నారు. అక్కడి నుంచి జంట సొరంగాల ద్వారా కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్‌లోని గాయత్రీ పంప్‌హౌస్‌కు తరలిపోతున్నాయి. ఇక్కడ కూడా ఒకే మోటర్ నడిపిస్తున్నారు. మొత్తం 3,150 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తూ శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి తరలిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు ఎల్లంపల్లి నుంచి 13 టీఎంసీలకుపైగా జలాలు మధ్య మానేరుకు తరలించినట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మధ్యమానేరు జలాశయంలో 27.54 టీఎంసీల నీటి సామర్థ్యానికిగాను ప్రస్తుతం 17.06 టీఎంసీల నీటి నిలువ ఉన్నట్టు అధికారులు తెలిపారు. మధ్యమానేరు నుంచి సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరిలోని అన్నపూర్ణ ప్రాజెక్టుకు నీటిని తరలిస్తున్నారు. మధ్యమానేరు నుంచి అండర్ టన్నెళ్ల ద్వారా తిప్పాపూర్‌లోని సర్జ్‌పూల్‌కు జలాలు చేరుతుండగా, ఇక్కడ పంప్‌హౌస్‌లో రెండు బాహుబలి మోటర్ల ద్వారా 6,440 క్యూసెక్కులు అన్నపూర్ణ జలాశయానికి చేరుకుంటున్నాయి. ఇక్కడ జలాశయం గేట్లు తెరిచి అంతే మొత్తంలో రంగనాయకసాగర్‌కు వదులుతున్నారు.

# అమెజాన్‌తో చర్చలు విజయవంత మయ్యాయని ప్రకటించారు.



టెక్నాలజీ దిగ్గజం అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్‌ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు.

## తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు.

ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్‌లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటేడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు సంబంధించి హైదారాబాద్‌లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.

# వరదలకు కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్ గేట్..



బెంగళూరు : కర్ణాటక రాష్ట్రం పరిధిలో ఉన్న తుంగభద్ర డ్యామ్ గేట్ వరద ఉధృతికి కొట్టుకుపోయింది. రాత్రి హొస్పేట వద్ద చైన్ లింక్ తెగడంతో 19వ గేట్ కొట్టుకుపోయినట్లు అధికారులు నిర్ధారించారు. దీంతో రాత్రి నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోతోంది. 60 టీఎంసీల నీరు వృథాగా పోతుంది. కొట్టుకుపోయిన గేటు నుంచి 75 వేల క్యూసెక్కులు వృథాగా పోతోంది. కొట్టుకుపోయిన గేటుపై భారం పడకుండా మరో 7 గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కొట్టుకుపోయిన గేటు సహా 8 గేట్ల నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోతోంది. కర్ణాటక శివమొగ్గలో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు వరద నీరు పోటెత్తింది. తుంగభద్ర నుంచి సుంకేశుల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. వరద ఎక్కువగా ఉండడంతో మరమ్మతులకు ఆటంకం కలుగుతోంది. తుంగభద్రలో వరద తగ్గాక అధికారులు మరమ్మతులు చేపట్టనున్నారు. రోజుకు 9 టీఎంసీల చొప్పున 60 టీఎంసీలు అధికారులు ఖాళీ చేయనున్నారు. ప్రాజెక్టులో 60 టీఎంసీలు ఖాళీ చేశాక కొత్త గేటు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# పద్ధతి ప్రకారమే భోజనం

ఆరోగ్యవంతులు ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నా.. రోగులు వ్యాధుల బారి నుంచి విముక్తం పొందాలన్నా ఆహారమే కీలకం. ఆహారం గురించి ఆయుర్వేదం విపులంగా చర్చించింది. ఎలా తినాలి? ఎంత తినాలి? ఏయే వయసులో ఎలాంటి ఆహారం తీసుకోవాలి? అనేవీ వివరించింది. వార్ధక్యంలో ఆహార నియమాల ప్రాముఖ్యతను విస్పష్టంగా పేర్కొంది. ఆ వివరాలు మీ కోసం.. 'ధర్మ, అర్థ, కామ, మోక్ష సాధనకు ఆరోగ్యమే అత్యావశ్యకం. ఇది మనఆహార, విహారాల మీదే ఆధారపడి ఉంది. అందుకే ఆయుర్వేదం ఆహారానికి విశిష్టమైన ప్రాధాన్యమిస్తుంది. 'ఆహార సంభవం వస్తు, రోగాశ్చాహార సంభవా' అనీ నొక్కి చెబుతుంది. అంటే మన శరీరం.. అలాగే మనల్ని పీడించే వ్యాధులూ ఆహారం నుంచే పుట్టుకొస్తాయని అర్థం. సక్రమమైన పద్ధతిలో తీసుకుంటే ఆహారం శరీర పోషణకు తోడ్పడుతుంది. ఆరోగ్యాన్ని ఇనుమడింపజేస్తుంది. అదే అనియమితంగా తీసుకుంటే రోగాలను తెచ్చిపెడుతుంది. కాబట్టి ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవటం ముఖ్యం. దీన్నే ఆయుర్వేదం 'పథ్యాపథ్యం' అని పేర్కొంటుంది. పథ్యమనగానే చాలామంది తినకూడనివని భావిస్తుంటారు. కానీ పథ్యమంటే తీసుకోవాల్సినవి, అపథ్యమంటే తీసుకోకూడనివని అర్థం. వైద్యశాస్త్రంలో పథ్యానికి చాలా ప్రాధాన్యముంది. దీన్ని 'చికిత్సితం వ్యాధిహరం, పథ్యం, సాధనం, ఔషధం, ప్రాయశ్చితం, ప్రశమనం, ప్రకృతి స్థాపనం, హితం'.. అంటూ చికిత్స పర్యాయపదాల్లోనూ చేర్చింది. పథ్యం (ఆహార నియమాలు) పాటించేవారికి.. అలాగే పథ్యం చేయనివారికి మందుల అవసరమే లేదు (పథ్యే సతి గదార్తస్య కిమౌషధ నిషేవణం, పథ్యే అసతి గదార్తస్య కిమౌషధ నిషేవణం) అని పేర్కొంటుంది. ఆహార నియమాలు పాటిస్తే అదే ఔషధంగా పనిచేస్తుంది. అదే సరైన ఆహార నియమాలు పాటించకపోతే రోగకారకంగా పరిణమిస్తుంది. వేసుకునే మందులూ సరిగా పనిచేయవు. మన ఆరోగ్యంలో ఆహారానికి ఎంత విశిష్టమైన స్థానముందో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. 'ఆహ్రియతే అన్న నళికయా ఇతి ఆహారః'.. అంటే అన్ననాళిక ద్వారా తీసుకునేది ఆహారమని అర్థం. దీన్ని ఎంత తినాలి? ఎలా తినాలి? అనే విషయాలనూ ఆయుర్వేదం విస్పష్టంగా పేర్కొంది. కడుపు పూర్తిగా నిండేలా ఆహారం తీసుకోవటం తగదు. జీర్ణాశయాన్ని 3 భాగాలుగా భావించుకొని.. ఒక భాగం ఘన పదార్థాలు, ఒక భాగం ద్రవాలు తీసుకోవాలి. మిగతాది ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. దీన్నే 'త్రిభాగ సౌహిత్యం' అంటారు. కాస్త ఆలస్యంగా జీర్ణమయ్యే గురు పదార్థాలు (నెయ్యి, నూనె, కొవ్వులతో కూడుకున్నవి) తీసుకున్నప్పుడు ఈ నియమాన్ని పాటించాలి. అదే తేలికగా జీర్ణమయ్యే లఘు పదార్థాల విషయంలోనైతే జీర్ణాశయంలో సగభాగం వరకు ఆహారం తీసుకోవచ్చు (అర్ధ సౌహిత్యం). మిగతా సగాన్ని ద్రవాలు, ఖాళీ భాగానికి వదిలేయాలి.కొందరు అన్నం పూర్తిగా తిన్నాక ఒకేసారి నీళ్లు తాగుతుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. భోజనం చేసేటప్పుడు మధ్యమధ్యలో కొద్దికొద్దిగా నీళ్లు తాగుతుండాలి. దీంతో ఆహారం మొత్తానికి నీరు సమంగా అందుతుంది. ఒకేసారి నీళ్లు తాగితే ఆహారం కిందే ఉంటుంది. నీరు పైకి తేలుతుంది. ఫలితంగా ఆహారం సరిగా పచనం కాదు. ఒకప్పుడు భోజనం చేయటానికి ముందు అన్నంలో కొద్దిగా నెయ్యి వేసుకొని ఐదు ముద్దలు తినేవారు. దీన్నే ఆజ్య సంస్కారం అంటారు. నెయ్యితో ఆకలి (జఠరాగ్ని) వృద్ధి చెందుతుంది. అన్నవాహిక మృదువుగా అయ్యి ముద్ద తేలికగా కిందికి దిగుతుంది. వైద్యశాస్త్రం ప్రకారం ఐదు రకాల వాయువులు (ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన) ఉన్నాయి. మనకు ఆకలి వేస్తోందంటే జీర్ణాశయంలో ఆహారమేమీ లేదని అర్థం. లోపల ఖాళీగా ఉన్నప్పుడు వాయువు ఉత్పన్నమవుతుంది. ఇది తీక్షణంగా (రూక్షత్వం) ఉంటుంది. దీన్ని నెయ్యి మృదువుగా (స్నిగ్ధంగా) మారుస్తుంది. అంటే జీర్ణాశయం ఖాళీగా ఉన్న సమయంలో పుట్టుకొచ్చే వాత ప్రకోపం తగ్గటానికి నెయ్యి తోడ్పడుతుందన్నమాట. నెయ్యి కొంచెంగా తీసుకుంటే జఠరాగ్ని వృద్ధి చెందుతుంది. అదే ఎక్కువగా తీసుకుంటే జఠరాగ్ని మందగిస్తుందని గుర్తుంచుకోవాలి. మరీ వేగంగా గానీ మరీ ఆలస్యంగా గానీ భోజనం చేయరాదు (న అతి ద్రుతం.. న అతి విలంబితం). మరీ వేగంగా తింటే పొర పోయే అవకాశముంది. ఆహారం కూడా సరిగా జీర్ణం కాదు. అలాగే ఆలస్యంగా తిన్నా సరిగా జీర్ణం కాదు. భోజనం చేసేటప్పుడు దాని మీదే దృష్టి పెట్టాలి (తన్మనా భుంజీత). మాట్లాడుకుంటూనో.. టీవీ, ఫోన్ చూసుకుంటూనో.. మరో పని చేసుకుంటూనో తినటం మంచిది కాదు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, ఇష్టమైనవారితో కలిసి భోజనం చేయటం మంచిది. వేడి వేడిగా ఉన్న ఆహారమే తినాలి. ఇది రుచికరంగా ఉండటమే కాదు, త్వరగానూ జీర్ణమవుతుంది. వేడి ఆహారం వాయువును బయటకు వెళ్లగొడుతుంది, కఫాన్ని కూడా తగ్గిస్తుంది. భోజనానికీ భోజనానికీ మధ్యలో కనీసం 3 గంటల వ్యవధి ఉండాలి. ఈ సమయంలో తిన్నది జీర్ణమవుతుంది. ఒకవేళ ముందు తిన్నది జీర్ణం కాకముందే మళ్లీ తిన్నారనుకోండి. సరిగా జీర్ణం కాని అన్నరసం కొత్త ఆహారంతో కలిసిపోయి దోషాలు పెరిగేలా చేస్తుంది. సమయానికి ఆకలి వేయటం, ఎలాంటి రుచి లేని త్రేన్పులు రావటం, ఒంట్లో ఉల్లాసం, మల విసర్జన సాఫీగా అవటం, దాహం వేయటం.. ఇవన్నీ ఆహారం సరిగా జీర్ణమవుతోందనటానికి సూచనలని గుర్తించాలి. మన శరీరంలో రస, రక్త, మాంస, మేద, అస్థి, మజ్జ, శుక్ర.. అని ఏడు రకాల ధాతువులుంటాయి. శరీరాన్ని ధరింపజేసేవి, పోషించేవి ఇవే.

# అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉందని ఆ దేశ మాజీ ప్రధాని,



బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన తిరుగుబాటు, అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉందని ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా ఆరోపించారు. ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ ఆమె ఈ ఆరోపణలు చేశారు. "నేను మృతదేహాల ఊరేగింపును చూడాలనుకోలేదు. వారు విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకొన్నారు. దానిని అంగీకరించలేదు. ప్రధాని పదవికి రాజీనామా చేశాను" "ఒక వేళ నేను సెయింటు మార్టిన్ ద్వీపంపై సార్వభౌమత్వాన్ని అప్పగించి.. అమెరికాకు బంగాళాఖాతంలో పట్టు కల్పిస్తే పదవిలో కొనసాగేదాన్ని. దయ చేసి అతివాదుల మాయలోపడొద్దని నేను నా దేశ ప్రజలను కోరుతున్నాను" అని ఓ ఆంగ్ల పత్రికకు పంపిన సందేశంలో పేర్కొన్నారు. చాలా మంది నాయకులు, కార్యకర్తలు హత్యకు గురైన విషయం తెలిసి ఆవేదన చెందినట్లు హసీనా తెలిపారు. పలువురు పార్టీ సభ్యుల ఇళ్లను ధ్వంసం చేశారన్నారు. భగవంతుని దయవల్ల త్వరలోనే తిరిగి వెళతానన్నారు. అవామీ లీగ్ మరోసారి నిలబడుతుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ క్షేమం కోసం ఎప్పుడూ భగవంతుడిని ప్రార్థిస్తానని తెలిపారు. ఆగస్టు 5వ తేదీ నుంచి బంగ్లాదేశ్‌లో తీవ్ర స్థాయిలో అల్లర్లు జరుగ తున్నాయి. గత వారం తీవ్రం కావడంతో ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చేశారు. ప్రస్తుతం ఆమె ఇక్కడే ఉంటున్నారు. యూకేలో ఆశ్రయం కోసం చేసుకొన్న దరఖాస్తును ఆదేశం తిరస్కరించింది. ఈ ఏడాది మే నెలలో హసీనా ఓ కీలక ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటుచేసుకోవడానికి ఒక దేశానికి అనుమతిస్తే.. తన ఎన్నిక సాఫీగా జరిగేటట్లు చేస్తానని ఆఫరిచ్చిందన్నది దాని సారాంశం. ఈ ప్రకటన ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. "ఒక దేశానికి బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తే నాకు ఏ సమస్యా ఉండేది కాదు. ఇది చూడటానికి ఒక దేశాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తుంది. కానీ, వారి లక్ష్యం అదికాదు.. అది ఎక్కడికి వెళుతుందో నాకు తెలుసు. మరిన్ని సమస్యలు ఎదురుకావచ్చు. ఆందోళన చెందకండి. నేను జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రెహ్మాన్ కుమార్తెనని వారికి చాలా స్పష్టంగా చెప్పాను. మా స్వాతంత్ర్య పోరాటాన్ని మేము గెలిచామని స్పష్టంగా చెప్పాను. నా దేశాన్ని ఎవరికో అద్దెకు ఇచ్చో.. అప్పగించో అధికారంలోకి రావాలని నేను కోరుకోవడం లేదన్నాను. ఈస్ట్‌తైమూర్ వలే వారు ఇక్కడ కూడా బంగ్లాదేశ్‌లోని చోటోగ్రామ్, మయన్మార్‌లోని కొంత భాగాన్ని విడగొట్టి కొత్త దేశం ఏర్పాటుచేస్తారు. బంగాళాఖాతంలో ఒక స్థావరాన్ని ఏర్పాటుచేసుకొంటారు" అని నాడు హసీనా పేర్కొన్నారు. నాటి నుంచి హసీనా ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండదనే ప్రచారం మొదలైంది.

## సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయం




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు మరో గుడ్ న్యూస్ చెప్పనున్నారని తెలిసింది. ఈ మేరకు ఆయన కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. తెలుపు రంగు రేషన్ కార్డులున్న వారికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఇందుకోసం ఎంత ఖర్చవుతుందన్న విషయాన్ని ఇప్పటికే పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆయన ఆదేశించినట్లు తెలిసింది. ఒక సిలిండర్ మూడు నెలలు వస్తుందని, ఏడాదికి మూడు సిలిండర్లు ఎంత మందికి ఇవ్వాల్సి ఉంటుందన్న లెక్కలు వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. అప్పటి నుంచే...రాష్ట్రంలో 1.48 కోట్ల రేషన్ కార్డులున్నాయి. ఇందులో తెలుపు రంగు రేషన్ కార్డులు కూడా దాదాపు అరవై లక్షలకు పైగానే ఉంటాయని చెబుతున్నారు. అరవై లక్షల మంది ఇళ్లకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే తెలుపు రంగు రేషన కార్డులున్న వారంతా కేవైసీ చేసుకోవాలని చెప్పడంతో ఇప్పటికే గ్యాస్ కంపెనీల వద్దకు క్యూ కడుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు నెలలో ప్రారంభిస్తే, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను సెప్టెంబరు లేదా అక్టోబరు నెల నుంచి ఇవ్వాలన్న యోచనలో ఉన్నారని తెలిసింది. దసరా కానుకగా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయాలని చంద్రబాబు దాదాపుగా నిర్ణయానికి వచ్చినట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. విపక్షం విమర్శలను తిప్పికొట్టేందుకు త్వరగానే దీనిని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమవుతున్నారని తెలిసింది.

## 109 రకాల పంటల వంగడాలను విడుదల చేసిన ప్రధాని



వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం సరికొత్త విత్తనాలను విడుదల చేశారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల్లో అధిక దిగుబడినిచ్చే, రకరకాల వాతావరణల పరిస్థితిని తట్టుకునేలా ఈ బయోఫోర్టిఫైడ్ విత్తనాలను తయారు చేశారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధిక దిగుబడినిచ్చే 109 రకాల పంటల వంగడాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. 109 రకాల వంగడాలలో 61 పంటల్లో 34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి. ఈ విత్తనాల్లో.. పొలాల్లో పండే పంటల విషయానికొస్తే.. మినుము, నూనెగింజలు, చిక్కుడు, చెరకు, పత్తి సహా ఇతర పంటలు ఉన్నాయి. అలాగే ఉద్యాన పంటల విషయానికొస్తే, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులు, ఔషధ పంటలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రైతులతో పాటు శాస్త్రవేత్తలతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో పలు అంశాలపై చర్చించారు. ఇక షకాహార లోపం లేని భారతదేశాన్ని రూపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా బయో ఫోర్టిఫైడ్ రకాల పంటలను ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. దీంతో రైతులకు మంచి ఆదాయం రావడంతోపాటు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు లభిస్తాయని కేంద్రం అంచానవేస్తోంది.

## మోదీ సర్కార్‌కు ట్విస్ట్ ఇచ్చిన ఖర్గే!





ఢిల్లీ: సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ, ఆమె భర్తపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ షేర్ల విలువలను కృత్రిమంగా పెంచేందుకు వీరిద్దరూ దోహదపడ్డారని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చెప్పుకొచ్చింది. ఈ నేపథ్యంలో మోదీ సర్కార్ హయాంలో సెబీ బండారం బట్టబయలైందని ప్రతిపక్ష నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక, ఖర్గే తాజాగా ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ భారీ కుంభకోణంపై జేపీసీ విచారణ జరపాలి. దీనిపై విచారణ జరగనంతవరకు ప్రధాని మోదీ తన స్నేహితుడు(అదానీ)కి సహాయం చేస్తూనే ఉంటారు. ఇదే సమయంలో హిండెన్‌బర్గ్ విషయంలో జనవరి 2023లో సుప్రీంకోర్టు.. సెబీ, అదానీకి క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశాడు. నేడు ఆర్థిక సంబంధాలకు అధినేతగా చెప్పుకునే అదే సెబీ అసలు బండారం బయటకు వచ్చింది. దేశంలో మధ్యతరగతికి చెందిన చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారులు.. వారు కష్టపడి సంపాదించిన డబ్బును స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతుంటారు. వారు సెబీని విశ్వసిస్తున్నందున వారికి రక్షణ అవసరం అంటూ కామెంట్స్ చేశారు. కాగా, అంతకముందు కాంగ్రెస్ నేతలు హిండన్‌బర్గ్ రీసెర్చ్ విషయంలో కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ.. అదానీ గ్రూప్ చేస్తున్న కుంభకోణాలపై దర్యాప్తు విషయంలో సెబీ ఆసక్తి కనబరచకపోవడానికి గల కారణం ఇప్పుడు అర్థమైంది. దీనిని సుప్రీం కోర్టు నిపుణుల కమిటీ కూడా గుర్తించలేకపోయింది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

## గూగుల్ క్రోమ్ వాడుతున్నవారికి కేంద్రం హెచ్చరిక

చాలా మంది ఇంటర్నెట్‌లో ఏదైనా విషయం గురించి తెలుసుకోవాలన్నా.. ఏది సెర్చ్ చేయాలన్న గూగుల్ క్రోమ్‌న వాడుతుంటారు. అయితే..తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈ గూగుల్ క్రోమ్‌ను యూజ్ చేస్తున్నవారికి కీలక హెచ్చరికలు జారీ చేసింది. క్రోమ్ బ్రౌజర్‌లో అనేక బగ్‌లు ఉన్నాయనీ తెలిపింది. వాటిని హ్యాకర్లు ఉపయోగించుకోవచ్చని పేర్కొంది ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ . ఈ మేరకు గూగుల్ యూజర్లు క్రోమ్ బ్రౌజర్లు వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని సెర్ట్ ఇన్ సూచించింది. అలా చేయడం ద్వారా అప్‌డేట్ అయ్యి సేఫ్‌గా ఉండొచ్చని పేర్కొంది. క్రోమ్ వెబ్ బ్రౌజర్‌లో చాలా లోపాలు ఉన్నాయనీ. .వాటిని వాడుకుని హ్యాకర్లు సిస్టమ్స్‌ను రిమోట్‌లోకి తీసుకుని నియంత్రించి అవకాశాలు ఉన్నాయని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది. హ్యాకర్లు క్రోమ్‌ను హ్యాక్ చేసిన తర్వాత సిస్టమ్‌లో స్టోర్ చేసి పెట్టుకుని ఉంచిన డేటాను కాపీ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపింది. తద్వారా జనాల ప్రైవసీని కూడా హ్యాక్ చేసి వేధింపులకు పాల్పడే అవకాశాలు లేకపోలేదని తెలిపింది. సిస్టమ్‌ను రిమోట్‌గా షట్‌డౌన్ చేయవచ్చని గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌లో సేవ చేసుకున్న అన్ని పాస్‌వర్డ్‌లను సైతం తస్కరించేందుకు ఛాన్స్ ఉందని పేర్కొంది. అంతటితో ఆగకుండా మాల్వేర్‌ను నెట్‌వర్క్‌తో పాటు కంప్యూటర్‌లో చొప్పించేందుకు చాన్సెస్ ఉన్నాయని వెల్లడించింది. విండోస్, మ్యాక్ యూజర్లు తప్పనిసరిగా గూగుల్ క్రోమ్ 127.0.6533.88/89కి అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. క్రోమ్ బ్రౌజర్‌ను ఆటోమేటిక్ అప్‌డేట్ మోడ్‌లో ఉంచాలని.. తద్వారా ఎప్పటికప్పుడు లోపాలను నివారించవచ్చని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది.

## ప్రపంచ కోటీశ్వరుడు అయిన కొడుకుని చూసేందుకు వెళ్లిన తల్లి



ప్రపంచ బిలియనీర్లలో ఒకరైన ఎలోన్ మస్క్ తల్లి మాయె మస్క్ ఒకప్పుడు ఒక పడకగది ఇంట్లో కుటుంబంలా జీవించేవారని వెల్లడించారు.

ఎలోన్ మస్క్ తల్లి నేలపై నిద్రపోతోంది

ఆమె తన కుమారుడు ఎలోన్ మస్క్‌ని సందర్శించినప్పుడు, అతను తరచుగా నేలపై ఉన్న పరుపు లేదా దుప్పటిపై లేదా గ్యారేజీలో ఉన్న పరుపుపై ??కూడా పడుకుంటాడని ఆమె నివేదించింది. అదేమిటంటే.. టెక్సాస్‌లోని స్పేస్‌ఎక్స్ రాకెట్ స్థావరంలో తన కుమారుడిని సందర్శించానని, అక్కడ అతిథులకు వసతి కల్పించడానికి స్థలం లేదని, అందుకే గ్యారేజీలో ఉంచిన పరుపుపై ??నిద్రించాల్సి వచ్చిందని మాయె మస్క్ తెలిపింది. నేను చిన్న పిల్లవాడిగా కలహరి ఎడారిలో సింహాలు మరియు హైనాలు చుట్టూ నేలపై పడుకున్నాను. అంతకంటే ఎక్కువ, మాయె మస్క్ చెప్పారు. ఎలోన్ మస్క్ తన విలాసవంతమైన ఇళ్లను విక్రయించి, తన స్పేస్‌ఎక్స్ రాకెట్ బేస్ పక్కనే ఒక చిన్న ఇంటిని కొనుగోలు చేశాడు. ఆయన ఎక్కువ సమయం అక్కడే ఉంటారని చెప్పడం గమనార్హం.

# బంగ్లాదేశ్ చీఫ్ జస్టిస్ రాజీనామా



బంగ్లాదేశ్‌లో మరోసారి నిరసనలు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి 2 గంటల్లోగా రాజీనామా చేయాలని డిమాండు చేశారు. ఇతర న్యాయమూర్తులూ దిగిపోవాలంటూ కోర్టు వద్దకు శనివారం ర్యాలీ నిర్వహించారు. న్యాయ వ్యవస్థను సంస్కరించాలని డిమాండు చేశారు. దీంతో చీఫ్ జస్టిస్ ఒబైదుల్ హసన్ వెంటనే రాజీనామా చేశారు. కొన్ని గంటల తర్వాత మరో ఐదుగురు న్యాయమూర్తులు వైదొలగారు. తొలుత న్యాయమూర్తులతో సమావేశానికి బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఒబైదుల్ హసన్ పిలుపునిచ్చారు. దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఒక్కసారిగా నిరసనలు చెలరేగాయి. విద్యార్థులతోపాటు పలువురు సుప్రీంకోర్టు వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం రద్దయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ 2 గంటల్లో దిగిపోవాలని డిమాండ్లు చేశారు. దీంతో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 65 ఏళ్ల ఒబైదుల్ రాజీనామా చేశారు. రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిన మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆయన సన్నిహితుడు. దేశంలోని న్యాయమూర్తులందరి క్షేమం కోసం రాజీనామా చేస్తున్నానని ఒబైదుల్ ప్రకటించారు. మరోవైపు సుప్రీంకోర్టుకు సైన్యం భద్రత కల్పించింది. 'చీఫ్ జస్టిస్ రాజీనామా లేఖ న్యాయ మంత్రిత్వశాఖకు చేరింది. దీనిని అధ్యక్షుడు షహబుద్దీన్‌కు పంపిస్తాం. త్వరలోనే ఆయన నిర్ణయం తీసుకుంటారు. ప్రధాన న్యాయమూర్తి లేఖే మాకు అందింది. మిగిలిన వారి గురించి సమాచారం లేదు' అని న్యాయశాఖ తాత్కాలిక సలహాదారు (మంత్రికి సమానం) ఆసిఫ్ నజ్రుల్ తెలిపారు. ఢాకా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ మక్సూద్ కమల్, షజలాల్ వర్సిటీ వీసీ ఫరీద్ ఉద్దీన్ అహ్మద్ రాజీనామా చేశారు. తమపై దాడులను నిరసిస్తూ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో హిందువులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. తమపై, తమ ఆలయాలు, ఇండ్లపై జరుగుతున్న దాడులకు నిరసన తెలిపారు. తామూ బెంగాలీలమే అని, హిందువులకు కూడా బంగ్లాదేశ్‌లో నివసించే హక్కు ఉందని పేర్కొంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. హసీనా రాజీనామా తర్వాత హిందువులపై దాడులు జరిగాయి. ఒక హిందూ స్కూల్ టీచర్, ఇద్దరు కౌన్సిలర్‌లను అల్లరిమూకలు హతమార్చాయి. హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఖండించారు. దాడులు హేయమైనవని, హిందూ, క్రైస్తవ, బౌద్ధ కుటుంబాలకు రక్షణగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

# రేపు దేశం వణికిపోనుంది.. మార్కెట్ రక్తసిక్తమైంది!




అదానీ గ్రూప్, సెబీపై హిండెన్‌బర్గ్ పలు ఆరోపణలు చేసింది. దీంతో రేపు స్టాక్ మార్కెట్ రక్తమోడుతుందోనన్న భయం నెలకొంది. అదానీ గ్రూప్ స్టాక్స్ పతనమయ్యే అవకాశం ఉంది. ఆ స్టాక్ ఎఫెక్ట్స్ వల్ల ఇతర స్టాక్స్ విలువ కూడా చైన్ ఎఫెక్ట్ లాగా మెరుగుపడే అవకాశం ఉంది. గతేడాది హిండెన్‌బర్గ్ కంపెనీ అదానీ గ్రూప్‌పై పలు ఆరోపణలు చేసింది. ఈ విషయంలో సెబీ అప్పట్లో పెద్దగా చర్యలు తీసుకోలేదు. కోర్టులోనూ అదానీకి వ్యతిరేకంగా ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఇలాంటి పరిస్థితుల్లోనే అదానీ గ్రూప్ మోసాలకు పాల్పడుతున్న విదేశీ కంపెనీల్లో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) చైర్మన్ మధాబీ బుచ్‌కు షేర్లు ఉన్నాయని హిండెన్‌బర్గ్ కంపెనీ షాకింగ్ సమాచారాన్ని వెల్లడించింది. అదానీ గ్రూప్ మోసానికి పాల్పడినందునే సెబీ చైర్మన్‌పై చర్యలు తీసుకోలేదని సంచలన ఫిర్యాదు అందింది. ఫిర్యాదు ఏంటి?: అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీపై సంచలన ఆరోపణలు చేసింది. బుచ్ అదానీకి చెందిన ఓవర్సీస్ స్టాక్స్‌లో సెబీ చీఫ్ మాధబి పూరీ పెట్టుబడులు పెట్టారు. అందుకే చర్యలు తీసుకోకుండా అదానీపై అభియోగాలు మోపింది. అంటే అదానీకి చెందిన విదేశీ స్టాక్స్‌లో సెబీ చైర్మన్ మధాబి పూరీ బుచ్ డబ్బు పెట్టుబడి పెట్టడమే అదానీపై సెబీ చర్య తీసుకోకపోవడానికి కారణం. అదానీ గ్రూప్ ఎలాంటి భయం లేకుండా పని చేస్తుంది. సెబీ చైర్మన్ మధాబి పూరీ బుచ్ అదానీకి మధ్య ఉన్న సంబంధాలే ఇందుకు కారణం. ప్రస్తుత సెబీ చైర్మన్ మరియు అతని భర్త ధవల్ బుచ్ వినోద్ అధానీ ఉపయోగిస్తున్న అదే బెర్ముడా మరియు మారిషస్ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టారు. అదానీ షేర్లలో భారీగా పెట్టుబడులు పెట్టారు. అదానీ కుప్పకూలితే అది కూడా కుప్పకూలుతుంది కాబట్టే అదానీపై సెబీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వచ్చాయి. మాధబి బుచ్ మరియు ఆమె భర్త థావల్ బుచ్ మొదటిసారిగా సింగపూర్‌లో జూన్ 5, 2015న ప్లస్ ఫండ్ 1తో తమ ఖాతాను తెరిచారు. మేము పొందిన విజిల్‌బ్లోయర్ పత్రాల ప్రకారం, ఈ జంట నికర విలువ 10 మిలియన్లుగా అంచనా వేయబడింది. అదే స్టాక్స్‌లో అదానీ గ్రూప్ కూడా ఇన్వెస్ట్ చేసింది. వినోద్ అధానీ ఉపయోగించిన బెర్ముడా, మారిషస్ స్టాక్ మార్కెట్లలోనే సెబీ చైర్మన్, ఆయన భర్త ధవల్ బుచ్ పెట్టుబడులు పెట్టారని హిండెన్‌బర్గ్ సెబీపై సంచలన ఆరోపణలు చేసింది. షేర్లు పడిపోయే అవకాశం: హిండెన్‌బర్గ్ అదానీ గ్రూప్ మరియు సెబీపై అనేక ఆరోపణలు చేసింది. దీంతో రేపు స్టాక్ మార్కెట్ రక్తమోడుతుందోనన్న భయం నెలకొంది. అదానీ గ్రూప్ షేర్లు పడిపోయే అవకాశం ఉంది. ఆ స్టాక్ ప్రభావం వల్ల ఇతర స్టాక్స్ విలువ కూడా చైన్ ఎఫెక్ట్ లాగా మెరుగుపడే అవకాశం ఉంది. రేపు చాలా మంది అదానీ గ్రూప్ నుండి షేర్లను కొనుగోలు చేసే అవకాశం ఉంది. అదేవిధంగా అదానీ గ్రూప్ కారణంగా ఇతర కంపెనీల షేర్లు పడిపోయే అవకాశం ఉంది. ఇది అదానీ గ్రూప్‌ను మించి సెబీపై మోపిన ఆరోపణ. సెబిటాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ రెగ్యులేటరీ బోర్డ్. తద్వారా అదానీ గ్రూపుకే కాదు, స్టాక్ మార్కెట్ మొత్తానికి మంచి అవకాశాలు ఉన్నా యి. ఓవరాల్‌గా స్టాక్ మార్కెట్‌లో చాలా స్టాక్‌లు పతనమవుతున్నాయి. గత ఏడాది దాఖలైన ఫిర్యాదు: అదానీ తన ఆదాయాన్ని తప్పుడుగా పెంచి, బంధువులను ఉపయోగించుకుని విదేశాల్లో నకిలీ కంపెనీలను ప్రారంభించి నకిలీ లావాదేవీల నివేదికలను అందజేస్తోంది. దీని ద్వారా, షేర్లను తప్పుగా పెంచి, వాటితో రుణాలు తీసుకుంటారు, అంటే, తప్పుగా తెచ్చిన పెట్టుబడుల ద్వారా తప్పుగా పెంచిన షేర్లతో రుణాలు తీసుకుంటారు. చేతిలో డబ్బులు లేకపోవడంతో తప్పుడు పెట్టుబడులతో బడ్జెట్ వేషాలు వేసి అంతా మోసం చేస్తున్నారు. హిండెన్‌బర్గ్ తన ఆర్థిక నివేదికలలో అదానీ గ్రూప్ మోసం, పన్ను ఎగవేత మరియు మోసపూరిత నిధుల బదిలీని ఆరోపించింది. అదానీ గ్రూప్ దీనిని ఖండించగా, హిండెన్‌బర్గ్ తన నివేదికకు కట్టుబడి ఉంది.

## ఏపీ, తెలంగాణలో మరిన్ని ఎయిర్‌పోర్టులు..

విజయనగరం: ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్లు, దగదర్తి, నాగార్జునసాగర్, కుప్పంలో ఎయిర్‌పోర్టులను త్వరలో నిర్మిస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. వీటితో పాటు తెలంగాణలో కూడా కొత్త ఎయిర్ పోర్టులను నిర్మిస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా చాలా ఎయిర్ పోర్టులను త్వరలో పూర్తి చేయనున్నామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రామ్మోహన్ నాయుడు ఆదివారం నాడు విజయనగరంలో పర్యటించారు. పలు అభివృద్ధి పనుల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే శక్తి భోగాపురం ఎయిర్ పోర్ట్‌కి ఉందని తెలిపారు. 2026 జూన్ నెలలోపు ఎయిర్ పోర్ట్ ప్రారంభించాలని నిర్ణయించుకున్నామని అన్నారు. ప్రాజెక్ట్ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ప్రతినెల ఎయిర్ పోర్ట్ పనులను పరిశీలించి వేగవంతం చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు 36.6 శాతం పనులు పూర్తి అయ్యాయని స్పష్టం చేశారు. అనుకున్న సమయానికి ముందే పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఉడాన్ స్కీమ్ వల్ల భారతదేశ విమానయాన శాఖ ప్రపంచంలోనే ఉన్నతంగా తయారైందని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

జలహారతులను పునరుద్ధరిస్తాం: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మరోవైపు.. కృష్ణా, గోదావరి సంగమం దగ్గర జలహారతులు పునరుద్ధరిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. జలహారతులపై మంత్రుల కమిటీ భేటీ అయింది. దేవస్థానాలకు త్వరలో కొత్త పాలకమండళ్లు నియమిస్తామని తెలిపారు. కింద 160 ఆలయాలు పున: నిర్మిస్తామని ఆనం రామనారాయణరెడ్డి వివరించారు. ఆలయ భూములు పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. రూ.50వేల కంటే తక్కువ ఆదాయం ఉన్న ఆలయాలకు ఆర్థిక సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. తిరుమల నుంచే దేవాదాయ శాఖలో ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. ఏ చిన్న ఆరోపణలు వచ్చినా నివేదికలు తెప్పించుకుంటున్నామని అన్నారు. నెల్లూరు జిల్లాలో ఐదుగురు దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరో వివాదాస్పద అధికారిపై విచారణ చేపడతామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## మార్క్ 2 యుద్ధ విమానాలపై కీలక అప్‌డేట్..

భారతదేశ స్వదేశీ యుద్ధ విమానాల తయారీ కార్యక్రమం వేగంగా జరుగుతోంది. ఈ సిరీస్‌లో 4.5 జనరేషన్ ప్లస్ మార్క్ 2 ఫైటర్ జెట్ మార్చి 2026 నాటికి గాల్లో ఎగురనున్నాయి. అలాగే.. 2029 నాటికి ఈ యుద్ధ విమానాలు పెద్ద ఎత్తున ఉత్పత్తి ప్రారంభం కానున్నాయి. కాగా.. భారతీయ ఐదవ తరం ఫైటర్ అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ 2035 నాటికి ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. కాగా.. చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ అధ్యక్షతన కొన్ని రోజుల క్రితం ఒక ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్వదేశీ యుద్ధ విమానాల కార్యక్రమాల కాలక్రమంపై చర్చించారు.

### రామ్ అమెజింగ్ పర్సన్.. హీరోయిన్ కావ్య థాపర్..

ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ నుండి వీఖ- అభివృద్ధి కార్యక్రమం గురించి డాక్టర్ కామత్, ఎయిర్ మార్షల్ దీక్షిత్ సమాచారం ఇచ్చారు. అన్ని లేబొరేటరీలు.. క్లస్టర్ల డైరెక్టర్ జనరల్స్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ప్రోటోటైప్ యొక్క ఫ్లైట్ టెస్టింగ్‌తో పాటు సిస్టమ్, సబ్-సిస్టమ్‌లలో జరుగుతున్న పురోగతి గురించి చర్చించారు. అంతేకాకుండా.. సంభావ్య ప్రమాదాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు..ఈ సమావేశంలో మార్క్ 2 గురించి ప్రధానంగా చర్చించారు.

రీల్స్ పిచ్చి.. వరదలో కొట్టుకుపోయిన ఐదుగురు యువకులు

ప్రస్తుతం రక్షణ రంగానికి సంబంధించిన ఈ కార్యక్రమం దాదాపు ఏడాది పాటు ఆలస్యమైంది. అయితే.. దీని నమూనా 2025 ప్రారంభంలో సిద్ధంగా ఉంటుందని తెలిపారు. కాగా.. నిధుల విడుదలలో జాప్యం కారణంగా, ఆలస్యం కానుంది. అయితే.. అన్ని ఎయిర్‌క్రాఫ్ట్‌లు అమెరికన్ ఇంజిన్‌లలో పనిచేస్తాయి. మార్క్ 1.. మార్క్ 1-404 ద్వారా శక్తిని పొందగా మార్క్ 2 -414 ద్వారా శక్తిని పొందుతుంది. ఇది స్వదేశీ కంటెంట్‌తో అమెరికన్ సంస్థచే భారతదేశంలో తయారు చేయనున్నారు. అలాగే.. మిరేజ్ 2000, జాగ్వార్, మిగ్-29 సహా అన్ని ప్రధాన ఆర్మీ ఫ్లీట్‌లను ఎల్‌సిఎ మార్క్ 2తో భర్తీ చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. రాబోయే 10-15 ఏళ్లలో ఈ విమానాల్లో 250కి పైగా విమానాలు అందుబాటులోకి రానున్నాయి.

## క్రికెటర్ కావాల్సిన వాడు, ఒలింపిక్స్ విన్నర్ అయ్యాడు..




అర్షద్ నదీమ్.. ఇప్పుడు ఈ పేరు పాకిస్తాన్‌లో సంచలనంగా మారింది. మన ఇండియా కూడా ఫేమస్ అయ్యాడు. పారిస్ ఒలింపిక్స్‌లో జావెలిన్ త్రో ఈవెంట్‌లో ఏకంగా స్వర్ణం సాధించాడు. మన దేశానికి చెందిన నీరజ్ చోప్రా రజతం సాధించాడు. వ్యక్తిగత విభాగంలో స్వర్ణపతకాన్ని గెలుచుకున్న తొలి పాకిస్తాన్ అథ్లెట్‌గా అర్షద్ నదీమ్ చరిత్ర సృష్టించాడు. 40 ఏళ్లలో పాకిస్తాన్‌కి ఇదే తొలి స్వర్ణపతకం. పాకిస్తాన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం లేకున్నా, పూర్తిగా పేదరికం బ్యాక్‌గ్రౌండ్ కలిగిన అర్షద్ నదీమ్ సాధించిన ఘనత ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

ప్రధాని మోడీ ఎందుకు భయపడుతున్నారు..? హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌పై రాహుల్ గాంధీ%

నిజానికి అర్షద్ ముందుగా క్రికెటర్ కావాలనుకున్నట్లు ఆయన సోదరుడు వెల్లడించారు. అయితే, అతను తన కలను వదిలేసుకోవాల్సి వచ్చిందని సోదరుడు షాహిద్ అన్నారు. ఇందుకు దోహదం చేసిన పరిస్థితుల్ని వివరించాడు. "మాది తొమ్మిది మంది సభ్యులు ఉన్న కుటుంబం. ఐదుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు, మా తల్లిదండ్రులు ఉండేవారం. మా నాన్న భవన నిర్మాణ కార్మికుడు. మా కుటుంబాన్ని పోషించే ఏకైక వ్యక్తి. క్రికెట్ ఖరీదైన క్రీడ కావడంతో దానిని భరించలేకపోయాము" అని షాహిద్ చెప్పారు. పాఠశాలలో ఉన్న సమయంలో అతను క్రీడల వైపు ఆకర్షితమయ్యాడని షాహిద్ చెప్పాడు. మొదట్లో అర్షద్ 200 మీటర్స్, 400 మీటర్స్ లాంగ్ జంప్, జావెలిన్ ఇలా అన్నింటిలో పాల్గొనేవాడని చెప్పారు. అయితే మా స్కూల్లో ఒక ఉపాధ్యాయుడు నదీమ్ ఏదో ఒక దానిపై దృష్టిపెట్టాలని సలహా ఇవ్వడంతో అతను జావెలిన్ ఎంచుకున్నారని చెప్పాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో అద్భుతమైన ఫీట్‌ను ప్రదర్శించినందుకు ఏస్ అథ్లెట్ అర్షద్ నదీమ్‌ను పాకిస్తాన్ దేశం యొక్క రెండవ అత్యున్నత పురస్కారం హిలాల్-ఎ-ఇమ్తియాజ్‌తో సత్కరిస్తుంది. వచ్చే వారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'అజ్మ్-ఇ-ఇస్తేహ్కామ్' (స్థిరత్వానికి నిబద్ధత) పేరుతో స్మారక స్టాంపును విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## వరదలో కొట్టుకుపోయిన ఐదుగురు యువకులు

రాజస్థాన్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో.. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. అంతేకాకుండా.. జలపాతాల వద్ద సందర్శకులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. జైపూర్‌కు సమీపంలోని కనోటా డ్యామ్ కూడా నీటి ప్రవాహం భారీగా ప్రవహిస్తోంది. అయితే.. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకులు ఈ డ్యామ్ చూసేందుకు వచ్చారు. కాగా.. డ్యాం సందర్శనకు వచ్చిన వారిలో ఐదుగురు యువకులు డ్యామ్ నీటిలో కొట్టుకుపోయారు. అయితే.. డ్యామ్ పై రీల్స్ చేస్తుండగా ఒక యువకుడు జారి నీటి ప్రవాహంలో పడ్డాడు. ఆ యువకుడిని రక్షించేందుకు వెళ్లి ఐదుగురు గల్లంతయ్యారు. ప్రధాని మోడీ ఎందుకు భయపడుతున్నారు..? హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌పై రాహుల్ గాంధీ వెంటనే ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ అక్కడికి చేరుకుని గల్లంతైన యువకుల కోసం వెతికారు. ఇప్పటి వరకు వారి ఆచూకీ లభించలేదు. గల్లంతైన యువకులు జైపూర్‌లోని శాస్త్రి నగర్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. అయితే..

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com